1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | సెప్టెంబర్ 12, 2023 | www.navatelangana.com

వైకుంఠదామం పనులు త్వరలో పూర్తి



-మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ లో నూతనంగా నిర్మిస్తున్న వైకుంఠధామం పనులు వారం రోజుల్లో గా పూర్తవుతుందని సోమవారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు. అనంతరం జరుగుతున్న పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్లకు నాణ్యత లోపం లేకుండా చూడాలని కోరారు.చైర్మన్ వెంట మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, మున్సిపల్ ఏ ఈ గౌతమ్, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ,బెల్లి సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్,పోలేపెల్లి సత్యనారాయణ,చిత్రగంటి ప్రవీణ్, జోగు శ్రీకాంత్,కాంట్రాక్టర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో మౌన దీక్ష

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎల్వి. యాదవ్ ఆధ్వర్యంలో నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మౌన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి యాదవ్ ,పార్లమెంట్ కార్యదర్శి ఎం కె ఐ. సిద్ధిక్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, కనగల్ మండల అధ్యక్షులు దోటి సైదులు, నాయకులూ వనమా మనోహర్, వీర్ల పరమేష్ యాదవ్, గంగాధర్ స్వరాజ్, కంచనపల్లి క్రాంతి, గోవిందు బాలరాజు, బొంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

•అధికారుల బెదిరింపులకు బెదిరేది లేదు •సమ్మె ప్రారంభించిన తుమ్మల వీరారెడ్డి



నల్గొండ కలెక్టరేట్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ,కనీస వేతనం రూ.26వేలు అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం నల్లగొండ సీడీపీఓ ఆఫీస్ ఎదుట అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో 48 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఐసీడీఎస్ లో రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మంది పనిచేస్తున్నారన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ,కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా అనేక రూపాలలో ఆందోళన చేసిన సందర్భంగా ప్రభుత్వం కార్మిక సంఘాలతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి దానిలో మంత్రి ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్ కి 10 లక్షలు, ఆయాకు ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం మాట్లాడుతూ ఏడు నెలలుగా సెంటర్ అద్దెలు పెండింగ్‌లో ఉన్నాయని, మూడు నెలల పిఆర్సి ఏరియార్స్ బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని , 2017 నుండి టీఏ,డీఏ,లు ఇంక్రిమెంట్లు, ఇంచార్జ్ అలవెన్స్, పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకురాలు సిహెచ్. నాగమణి, పద్మశ్రీ ,పి. ప్రమీల, పార్వతి, జ్యోతి, సముద్రమ్మ ,మణిరూప, రత్నమాల, ప్రకృతాంబ, సునంద లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : అంగన్వాడీ లను రెగ్యులర్ చేయాలని , కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన పాక లక్ష్మి నారాయణ పిలుపు ఇచ్చారు.ఏఐటీయూసీ, సీఐటీయూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సమ్మెలో భాగంగా దేవరకొండలో జరిగిన సమ్మె లో వారు మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, మినీ టీచర్లులు సమ్మెలో పాల్గొన్నారని అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీస్ ఇచ్చినా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు.

కనీస వేతనం 26,000 ఇవ్వాలని,బిఎల్ఓ డ్యూటీ లు రద్దు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, జిల్లా ఉపాధ్యక్షులు ఇడికుడా అరుణ , జయమ్మ, మమత, మనెమ్మా, ప్రభావతి, సుజాత,లావణ్య, మహిత, సువార్త, కవిత, బాగ్యమ్మ, రెడీ బాయి, గోపిక, స్వప్న ,చేంద్రకల, జ్యోతి, పాతిమా, లలిత, లక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంగన్వాడీ ఉద్యోగులను పర్మినట్టు చేయాలని వారి సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరవధిక సమ్మె ప్రారంభించారు. స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట వందలాది మంది అంగన్వాడీ సిబ్బంది ధర్నా చేశారు. వీరి సమ్మెకు సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ కాంగ్రెస్ నాయకులు సంఘీభావంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ సిబ్బందితో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆరోపించారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, గతంలో మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, దయానంద్, ఏఐటియూసి ప్రాంతీయ కార్యదర్శి ఎండి సయీద్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు బొందు పార్వతి, నిర్మల, అరుణ, మల్లీశ్వరి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



చండూరు

చండూరు: అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం చండూరు ఎమ్మార్వో ఆఫీస్ ముందు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షులు నలప రాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఏడు నెలలుగా సెంటర్ అద్దెలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బరిగేల వెంకన్న, సిఐటియు సీనియర్ నాయకులుమోగుదాల వెంకటేశం, ఏఐటీయూసీ నాయకులు దోటి వెంకన్న, బొడ్డువెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

హాలియా: అంగన్వాడీ టీచర్స్, ఆయాలు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే పాలకులు ప్రభుత్వ అధికారులు నిర్బంధాల ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎన్ని నిర్బంధాలు చేసినా సమస్యలు పరిష్కరించేంతవరకు వెనకడుగు వేయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవతా సైదులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హాలియాలో పెద్దవూర ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ ఆయాలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సమస్య పరిష్కరించే వరకు సమ్మెను విరమించేది లేదన్నారు..ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అంబటి మనమ్మ సుగుణమ్మ యాదమ్మ అచ్చమ్మ శారద సైదమ్మ వెంకటమ్మ రజిత పద్మలత తదితరులున్నారు.

నకిరేకల్: అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఉద్యోగుల సమ్మె ను ప్రారంభించి ఆయన మాట్లాడారు. అంగన్వాడి ఉద్యోగులకు పనిభారం పెరిగిన కూడా కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి, ప్రాజెక్టు కార్యదర్శి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు:..ఏండ్లుగా అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న టీచర్ ఆయాలను వెంటనే పర్మిట్ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చాపల శీను డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయం ముందు నిరవధిక దీక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వ చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షుడు యాసరని దినేష్, బ్లాక్ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల టీచర్స్ అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ,ప్రధాన కార్యదర్శి నెల్లికంటి అన్నపూర్ణ ఏఐటియుసి మండల అధ్యక్షులు దుబ్బ వెంకన్న, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కేతెపల్లి

పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసి అమరులైన వారి ఆశయాలు ఎల్లప్పుడూ చిరస్మరణీయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. కేతేపల్లి మండలం లోని తుంగతుర్తి గ్రామంలో సిపిఐ ఎం పార్టీ సీనియర్ నాయకులు లక్కపాక మీనయ్య సంతాప సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐఎం నాయకులు మీనయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీనయ్య తను బతికినంత కాలం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా ఉండి సిపిఐ ఎం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకుప్రజా పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నటువంటి వ్యక్తి ప్రజల కోసం పనిచేశారు అని చెప్పారు . అతని త్యాగాలు చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోతాయని అని అన్నారు . అనంతరం మండల కార్యదర్శి చింతపల్లి మారయ పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మీనయ్య కుమారుడు లకపాక రాజు కోడలు భూలక్ష్మి సిపిఐ ఎం పార్టీ మండల నాయకులు కోట లింగయ్య గుండగాని శ్రీను చెరుకు సత్తయ్య చౌగోని నాగయ్య బిక్షం ధనరాజు కోటేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ ఓబీసీ అధ్యక్షునిగా నరసింహ

నవతెలంగాణ-చండూరు

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఓబీసీ విభాగం అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్ ఆదేశాల మేరకు చండూర్ మున్సిపల్ ఓబీసీ అధ్యక్షులుగా గండూరి నరసింహ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. చండూర్ మున్సిపల్ ఉపాధ్యక్షులు గుంటి మధు, బొమ్మకంటి మల్లేష్, జనరల్ సెక్రెటరీ ఇడికూడ నరేందర్, సహాయ కార్యదర్శి ఎర్రజల్ల నాగేందర్, వేంపాటి సంతోష్, కార్యవర్గ సభ్యులు సంగేపు మల్లేష్,కట్ట వెంకటేశం,కట్ట అశోక్, కొన్యాల వెంకటాచారి కొన్యాల పరమేష్,నియమితులైనారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పన్నాల లింగయ్య యాదవ్, ఐఎన్టీయూసీ మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి రఫీ పాల్గొన్నారు.

రేషన్ కార్డుదారుల ఈ కేవైసీ నమోదు చేయాలి

-డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రేషన్ కార్డుదారుల ఈ కేవైసీ నమోదు చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆదేశించారు సోమవారం పట్టణంలోని హనుమాన్ పేట షాప్ నెంబర్ 20 ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు ప్రస్తుతం రేషన్ దుకాణాలలో ఈ పాస్ మిషన్ ఉండడం వల్ల ఈకేవైసీ చేయాలన్నారు. ముందుగా రేషన్ తీసుకెళ్లేందుకు వచ్చిన కార్డుదారులను ఈకేవైసీ చేయాలని సూచించారు. ఆ తదుపరి సమయాలలో కార్డుదారుల కుటుంబ సభ్యుల ను ఈ కేవైసీ చేయాలని ఆదేశించారు. అన్ని రేషన్ దుకాణాలలో ఈ కేవైసీ చేస్తున్నారని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు డిప్యూటీ తాసిల్దార్ ఎస్కే జావేద్ ఆర్ ఐ సురేందర్ సింగ్ డీలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

13న ధర్నాను జయప్రదం చేయండి

- పోలే సత్యనారాయణ

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 13న రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు జిల్లాలోని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ మండలంలోని పెద్ద సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెంచిన 2000 రూపాయల వేతనం వెంటనే అమలు చేయాలని అన్నారు. . ఈ కార్యక్రమంలో కొండ రాములమ్మ, గోవర్ధనమ్మ, జాకటి లక్ష్మమ్మ ముసుకు కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ చేరికల కమిటీ కన్వీనర్‌గా చెరుకుపల్లి శాంతి కుమార్

నవ తెలంగాణ-నార్కట్ పల్లి

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ గా నార్కట్ పల్లి మండలం చౌడంపల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి శాంతి కుమార్ ను నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ నియమించారు. అనంతరం శాంతి కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ కు నియోజకవర్గ నాయకులకు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.బహుజన్ సమాజ్ పార్టీ ని అధికారం లోకి తీసుకువస్తాం అని అన్నారు.

మండల స్థాయి పాఠశాల క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల13, 14, తేదీలలో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల లోని బాల ,బాలికలకు అండర్ 14 ,అండర్ 17 విభాగంలో కబడ్డీ ,కోకో ,వాలీబాల్ క్రీడలకు సంబంధించి 13న బాలికలకు, 14 బాలురకు ఎంపిక నిర్వహిస్తామని మండల విద్యాశాఖ అధికారి కె నరసింహ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. మరిన్ని వివరాలకు 9848024159 గల సంప్రదించండి.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ- చిట్యాలటౌన్

కేంద్రంలో ,రాష్ట్రంలో పేద ,మధ్య తరగతి ప్రజలకు కాకుండా ధనిక వర్గాలకు ఉపయోగపడే ప్రభుత్వాలు ఉన్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య విమర్శించారు.చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నాడు ఆ పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరశిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, శీలా రాజయ్య, రుద్రారపు పెద్దులు, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు నర్సింహా,జొర్రిగల వెంకన్న, మేడి సుగుణమ్మ,లడే రాములు,మాదగోని వెంకన్న , వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య,కందగట్ల గణేష్ ,పెర్కా శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండ్రాంపల్లి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి

నవతెలంగాణ -చిట్యాల

భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన మహోత్తర పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అని, పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాల వార్షికోత్సవ సందర్భంగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అమరవీరుల స్మారక స్తూపం దగ్గర నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ రైతంగ పోరాటం భూస్వాములు జాగిర్దారులు దేశ్ముఖులకు వ్యతిరేకంగా నాలుగువేల మంది అమరవీరుల రక్త తరపున తడిసిన నేల తెలంగాణ అని గుర్తు చేశారు.ఈ పోరాటాన్ని బిజెపి చరిత్రను వక్రీకరణ చేయడంలో భాగంగా హిందూ,ముస్లింల పోరాటంగా చిత్రీకరణ చేయడము సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ శ్రావణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్గురి నరసింహ,గురుజ రామచంద్రం నల్లప్పరాజు రామలింగయ్య, జిల్లా సమితి సభ్యులు బోడిగె సైదులు, నల్పరాజు సతీష్ సూర్గి చలపతి, అక్బర్ ,పెండ్యాల శంకర్, జిల్లా సత్యం , జహంగీర్,జిల్లా యాదయ్య, లాలు, మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ధర్నా

నవతెలంగాణ -నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నాంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి మానుక వెంకట్ రెడ్డి , నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, వల్లపు కోటేష్,కోశాధికారి చింతల శంకర్, కార్యవర్గ సభ్యులు జక్కల శివ, నాంపల్లి శివ, సోషల్ మీడియా ముదిగొండ సైదులు, కలగొని గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కిరాణం షాపు దగ్ధం

-రూ. లక్షా50వేల ఆస్తినష్టం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని బస్టాండ్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున సంభవించిన అగ్నిప్రమాదంలో దుర్గా మల్లీశ్వరి కిరాణా షాపు దగ్ధమైంది. సుమారు రూ లక్షా 50 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించిందని షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.అగ్ని ప్రమాదం సంభవించిన గల కారణాలను పోలీసులు విచారణ చేపట్టారు.అగ్ని ప్రమాద బాధితుడిని పరమర్శిచిన బ్రహ్మానందరెడ్డిఅగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న బిఅరెస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి సోమవారం కిరాణా షాపు యజమానిని పరామర్శించారు. ఆయన వెంట నందికొండ మున్సిపల్ చైర్మెన్, ముఖ్య సలహాదారుడు శరత్ రెడ్డి ఉన్నారు.

ప్రజల భాషకు పట్టం కట్టాల్సిన అవసరముంది



- సినీగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ యాస చాలా స్వచ్ఛమైనదని, బడి పలుకుల భాష కాకుండా పలుకుబడుల భాష కావాలని కాళోజీ కోరినట్లే ఇవ్వాళ ప్రజల భాషకు పట్టం కట్టాల్సిన అవసరం ఉందని సినీ గేయ రచయిత, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో కాళోజీ జీవితం-సాహిత్యం అను అంశంపై రాష్ట్రస్థాయి సాహిత్య సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ యాసలో నవరసాలు అను అంశంపై మాట్లాడారు. తెలంగాణ యాసలో నవరసాలతో కూడిన తాను రాసిన పాటలను పాడి సభను అలరింపజేశారు. అనంతరం కార్యక్రమానికి మరో వక్తగా విచ్చేసిన ప్రముఖ కవి ఎన్. వి. రఘువీర్ ప్రతాప్ నా గొడవ-సామాజికత అను అంశంపై మాట్లాడుతూ కాళోజీ ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించి కవిత్వం రాశాడని, ప్రజల గొడవను తన గొడవగా భావించి కవిత్వం ద్వారా ప్రజల్ని ఆలోచింపజేశాడని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య ఘనశ్యాం మాట్లాడుతూ కాళోజీ నిఖార్సైన మానవత్వానికి నిదర్శనమని, విశ్వమానవతా దృక్పథాన్ని తన కవిత్వం ద్వారా ప్రబోధించారని అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ మునీర్, తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ వి. వి. సుబ్బారావు, డాక్టర్ ఎస్ .దీపిక, ఎస్. లవేందర్ రెడ్డి, డాక్టర్ సీతారాం రాథోడ్,డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్, డాక్టర్ టి. సైదులు, జి. గోవర్ధనగిరి, ఎస్.ప్రభాకర్ ఎమ్. లింగస్వామి, బి. రమ్య తదితర అధ్యాపకులతో పాటు, కవి బండారు శంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేసి, పెండింగ్ లో ఉన్న ఇళ్ళ స్థలాలు పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. చిట్యాల , గుండ్రాంపల్లి గ్రామాల్లోని డబుల్ బెడ్ రూం ఇండ్లు, చిన్నకాపర్తి, ఉరుమడ్ల,నేరడ,తాళ్ళవెళ్ళంల తదితర గ్రామాల్లోని పేదలకు ఇండ్ల స్థలాలు నెల రోజుల లోపు ఇస్తామన్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకుల మాటలు నీటి మూటలుగా మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు.సకాలంలో పేదలకు ఇళ్ళు, స్థలాలు మంజూరు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నారబోయిన శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, రుద్రారపు పెద్దులు, శీలా రాజయ్య, మేడి సుగుణమ్మ,లడే రాములు, మాదగోని వెంకన్న,కత్తుల లింగస్వామి, గుడిసె లక్ష్మీనారాయణ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులు సిబ్బంది పని చేయాలని జిల్లా ఎస్పీ అపూర్వరావు సూచించారు.ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.

పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన.

నవ తెలంగాణ - నార్కట్ పల్లి

గత 140 రోజులుగా సాగుతున్న తమ నిరసన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తూ కాంట్రాక్ట్ అధ్యాపకులు విశ్వవిద్యాలయం ఆవరణలో సోమవారం టెంటు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ న్యాయమైన తమ డిమాండ్ ను ప్రభుత్వం స్పందించి క్రమబద్ధీకరించాలని కోరారు. క్రమబద్ధీకరణ జరిగే వరకు నిరసనలు వివిధ రూపాల్లో తెలియజేయునట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుడు, రవీందర్ రెడ్డి, మౌనిక, శంకరాచారి, శ్రీనివాసరెడ్డి, సత్తిరెడ్డి, మధుసూదన్ రెడ్డి అమరేందర్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

1వ తేదీనే పింఛన్లు ఇవ్వాలి

- పందిరి శ్యాంసుందర్

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బాధలను అర్థం చేసుకొని ప్రతినెల 1వ తేదీన పింఛన్లను అందివ్వాలని టాప్రా నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్ చంద్ర, పందిరి శ్యాంసుందర్‌లు కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 11వ తేదీ గడిచిన పింఛన్లు రాకపోవడంతో, పింఛనర్లు పడుతున్న బాధలను వివరించారు.రిటైర్మెంట్ తర్వాత అనారోగ్య సమస్యలతో, ఆర్థిక సమస్యలతో సతమతమయ్యే వారికి 11వ తేదీ వరకు పెన్షన్లు పడకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే రిటైర్మెంట్ కంటే ముందు గృహ నిర్మాణకోసం బ్యాంకుల నుండి అప్పులు తీసుకొని ప్రతి నెల ఐదవ తేదీన చెల్లించవలసిన ఈఎంఐ లు సకాలంలో చెల్లించలేక బ్యాంకుల నుండి పెనాల్టీలు, నోటీసులు అందుకుంటున్న పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల బాధలను అర్థం చేసుకొని ప్రతి నెల ఒకటవ తేదీనే పెన్షన్లు చెల్లించాలని కోరారు. విలేకరుల ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ గౌరవాధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, కోశాధికారి అబ్దుల్ ఖాదర్ లు ఉన్నారు.

'తిరగబడదాం.. తరిమికొడదాం..'

కేసీఆర్ మోసాలపై పోస్ట్ కార్డు ఉద్యమం

నవతెలంగాణ- నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మోసాలపై తిరగబడదాం తరిమికొడదాం పోస్ట్ కార్డు ఉద్యమాన్ని టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం నకిరేకల్ పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన విధానాన్ని ప్రజలకు వివరించారు కేసీఆర్ చేసిన మోసాలను పోస్ట్ కార్డు పై ముద్రించి ప్రగతి భవన్ కు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల శ్రీనివాస్ యాదవ్ , యం.డి యూసుఫ్ , మహిళా కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షురాలు దీకొండ ధనమ్మ , చనగోని రాజశేఖర్ గౌడ్ , లెనిన్ , వంటెపాక ప్రసాద్ , దైద సురేష్ , వంటెపాక నక్షత్ , నర్సింగ్ మహేష్ గౌడ్ , గిరి , శ్రవణ్ , మొహమ్మద్ జావీద్ పాషా , చనగోని నాగరాజు , చెరుపల్లి సైదులు , మాచర్ల శేఖర్ , మధు , పల్లపు ముత్యాలు పాల్గొన్నారు.

సూర్యాపేటరూరల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా సాక్షి నరేందర్

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేటరూరల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా సాక్షి నరేందర్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం క్లబ్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షులుగా చౌడోజు సాంబాచారి, ఉపాధ్యక్షులుగా నిద్ర శ్రావణ్ కుమార్, ప్రధాన కార్య దర్శిగా రామాచారి, ట్రెజరీగా కుమ్మరి కుంట్ల రాజులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాపర్తి మహేష్ కువార్,మానకసైదులు, చింత సతీష్,మల్లేష్ పాల్గొన్నారు.



అర్హులందరికీ గృహలక్ష్మీ ఇళ్లు

నవతెలంగాణ-చివ్వెంల

అర్హులందరికీ గృహలక్ష్మీ పథకం కింద ఇళ్లు మంజూరు చేయిస్తానని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు, వైస్ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలకేంద్రంలో గృహలక్ష్మీ లబ్దిదారుల ఇళ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.సీఎం కేసీఆర్ పేదలకు అందిస్తున్న వరం గృహలక్ష్మీ పథకం అన్నారు.బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అన్నారు.తెలంగాణలో ప్రజాసంక్షేమమే ప్రధాన ఎజెండాగా ఇచ్చిన మాటను బీఆర్ఎస్ నిలబెట్టుకుందన్నారు. ప్రతిఒక్కరూ మంత్రి జగదీశ్‌రెడ్డికి అండగా నిలిచి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మన్నా చర్చి పాస్టర్ సామ్యేల్, బీఆర్ఎస్ మండల నాయకులు ఏర్పుల నగేశ్, జేజేఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ధరలు తగ్గించకపోతే ప్రభుత్వాలను గద్దె దింపుతాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికలు వచ్చినప్పుడు ఎన్నికల స్టంట్లు వేయకుండా పెరుగుతున్న ధరలు తగ్గించకపోతే ప్రజలే సీఎం కేసీఆర్, ప్రధాని మోడీలను దింపడం ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిమల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అధిక ధరలు- నిరుద్యోగాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం నుండి శంకర విలాస్‌సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గోరంత తగ్గించి ఎన్నికల సమయంలో ప్రజల్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.దేశాన్ని తాకట్టు పెట్టే పనిలో మోడీ ప్రభుత్వం వుందని, దేశంలోని అన్ని ప్రభుత్వ సంస్థలను అమ్మి దేశభక్తి చెప్పడం దొంగే దొంగా అన్నట్టుగా ఉందన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రతి రోజూ మాటలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు.నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు కూడా రాష్ట్ర ప్రభుత్వం తగ్గించవచ్చన్నారు. ఆ పని చేయకుండా తెలంగాణ ప్రభుత్వమూ తగ్గించడం లేదన్నారు.పెంచిననిత్యావసరాల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో అనేక మత కలహాలు, కుల కొట్లాటలు ప్రాంతీయ విభేదాలతో ప్రజలను రెచ్చగొట్టి ఘర్షణలకు దారి తీసే విధంగా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు.అధికారానికి రాకముందు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో అవినీతి, అక్రమాలు అరికడుతూ అవినీతి రహిత పాలన అందిస్తానని వాగ్దానం చేసిన మోడీ దేశ సంపద మొత్తం ఆదాని,అంబానికి దోచిపెడుతూ ప్రజలపై అనేక భారాలు మోపుతున్నాడని విమర్శించారు.పసిపిల్లలు తాగే పాలు, పెరుగు, చదువుకునే విద్యార్థులపై పెన్ను, పుస్తకాలు, పెన్సిల్, చాకు పీసులపై జీఎస్టీ విధిస్తుండడం దారుణమన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు తెగ నమ్మేస్తూ వెనకబడిన తరగతులకు షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగలకు రిజర్వేషన్ లేకుండా ఉపాధికి దూరం చేస్తున్నారని విమర్శించారు.పెట్రోల్,డీజిల్ గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా విభజించి కార్మికుల పట్టగొడుతున్నాడని పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు రుణాలను మాఫీ చేస్తూ రైతులకు మాత్రం రుణాలు మాఫీ చేయడం లేదని తెలిపారు.ఇప్పటికైనా దేశ ప్రజలు బీజేపీ పరిపాలనలో జరుగుతున్న దురాగతాలను అర్థం చేసుకొని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని భారతదేశాన్ని లౌకిక సెక్యులర్ దేశంగా కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏక లక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి, మేకపోయిన సైదమ్మ, వీరబోయిన రవి, మేకరంబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, ఎల్గూరి గోవింద్, నాయకులు ఆవిరి అప్పయ్య, రణపంగ కృష్ణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, నాయకులు వల్లపుదాసు సాయికుమార్, పందిరి సత్యనారాయణరెడ్డి, యాతాకుల వెంకన్న, మడ్డి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.





ఖాతాదారుల ఉన్నతి కోసమే పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్

- బ్యాంక్ జోనల్ హెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్

యూనియన్ బ్యాంక్ ఎల్లప్పుడూ ఖాతాదారుల ఉన్నతి కోసమే పనిచేస్తుందని బ్యాంక్ జోనల్ హెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ కారే భాస్కర్‌రావు, జనరల్ మేనేజర్ ఎం.రవీంద్రబాబు, బ్యాంక్ రీజినల్ హెడ్ హనుమంతరెడ్డి అన్నారు.ప్రస్తుతం ఉన్న యూనియన్ బ్యాంక్ బ్రాంచిని సోమవారం నూతన ప్రాంగణంలోకి మార్పు చేశారు.డీఎస్పీ ప్రకాష్ , పట్టణ సీఐ రాము, ప్రముఖ వైద్యుల సుబ్బారావు చేతులు మీదుగా బ్రాంచిని ప్రారంభించి మాట్లాడారు.బ్యాంక్ గత చరిత్ర గురించి వివరించారు. ఖాతాదారుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రుణ, డిపాజిట్ పథకాలను బ్యాంక్ అందిస్తున్నట్టు తెలిపారు.మారుతున్న ఆర్థిక వ్యవస్థలో ఖాతాదారుల అవసరాలను గుర్తించి వారికీ మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు.అనంతరం పట్టణంలో ఖాతాదారుల కోసం కస్టమర్ ఔట్రీచ్ ప్రోగ్రాం నిర్వహించారు.ప్రస్తుతం ఖమ్మం రీజినల్ ఆఫీస్ మొత్తం 3000 కోట్లకు పైగా డిపాస్ఫిట్స్ కలిగి రూ.5000 కోట్లకు పైగా రుణాలిచ్చామని తెలిపారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్వయం సేవ సంఘాలకు రూ.20 కోట్ల రుణాలు, ఇతర ఖాతాదారులకు రూ.50 కోట్ల గృహ, బంగారం, పారిశ్రామిక, వ్యవసాయ రుణాలు మంజూరు చేశారు. రైస్‌మిల్లులకు వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక పథకాల ద్వారా రుణాలందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ రవీంద్ర, బ్రాంచ్ మేనేజర్ సౌజన్య, డిప్యూటీ రీజినల్ హెడ్ ప్రకాష్‌బాబు, డిప్యూటీ రీజినల్ హెడ్ సుందరకృష్ణ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జేవీ.రావు, బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో ప్రజల జీవితాల్లో వెలుగులు

నవతెలంగాణ-అనంతగిరి

గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం చనుపల్లి గ్రామనికి చెందిన నల్ల భూపాల్‌రెడ్డితో పాటు 100కుటుంబాల వ్యక్తులు గులాబీ కండు వాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నట్టు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో చెవుల వీరయ్య, జగ్గారెడ్డి,వట్టే రామయ్య, ఏడవ వార్డుసభ్యులు తోటమల్ల బ్రహ్మం, తోటమల్ల యేసు, వీరస్వామి, వీరయ్య భీమారెడ్డి, ఎల్లారెడ్డి, సిద్దల వసంత్ , బాబు, జోసెఫ్, సైదిరెడ్డి, సింహాద్రి, రవి, శ్రీరాములు, వేణు, కాంతయ్య నల్ల సత్యనారాయణ రెడ్డి, లింగరాజు, తదితర 100 కుటుంబాలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గింజుపల్లి రమేశ్, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంపటి కటేశ్వరరావు,మధుసూదన్, శ్రీనివాస్ గౌడ్,జొన్నలగడ్డ శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు,యాకోబ్, కల్వకుంట్ల భిక్షం, వెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి,నాగిరెడ్డి, ఎంపీటీసీ మట్టపల్లి సైదులు,ఉప సర్పంచ్ గరిడేపల్లి సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు మద్ది ధన్వంతరెడ్డి, పుల్లయ్యగౌడ్, పుల్లారావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు.మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో మండలంలోని అనంతారం గ్రామంలో నూతనంగా 20 లక్షల వ్యయంతో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి సోమవారం ఆమె శంకుస్థాపన చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేకనిధులు మంజూరు చేసిన ఘనత మంత్రిదేనన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరంధాములు, ఎంఈఓ స్రవంతి, వైద్యులు హరికృష్ణ, హెచ్ఈఓ చంద్రశేఖర్, పార్టీ నేతలు దంతాల వెంకన్న, చిట్టపు నారాయణరెడ్డి, కట్ల నాగార్జున, మామిడి మైసయ్య, జింకల నాగార్జున, సామ సత్తిరెడ్డి, నాగయ్య, మెహబూబ్ అలి, విజయ్ పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు జంగాల కాలనీ మెయిన్‌బజారు వర్షాల వలన గుంతలు పడడంతో ప్రజలు ఇబ్బంది పడు తున్నారని, తక్షణ సహాయం కింద కంకర, చిప్స్ పోయించడానికి రూ.10వేల ను కాలనీపెద్దలకు తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోత రాజు రజిని రాజశేఖర్ అందజేశారు.వారికి జంగాల కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని డీసీసీబీ డైరెక్టర్, తుంగతుర్తి సొసైటీ చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని రైతు సేవా సహకార సొసైటీలో రుణమాఫీ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 517 మంది రైతులకు గాను రూ.1.68 కోట్లు పంపిణీ చేశామన్నారు.మిగతా 252 మంది రైతులకు త్వరలోనే పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.రైతులకు నూతన రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ యాదగిరి, రవీందర్‌రెడ్డి, యాదగిరి, సీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ అభినందనీయం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

అస్తిత్వం ఎన్‌జీఓ (హైదరాబాద్), అక్షర ఫౌండేషన్ సూర్యాపేట వారి సంయుక్త సౌజన్యంతో వివిధ పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాల పంపిణీ కార్యక్రమం అభినం దనీయమని అక్షర ఫౌండే షన్ గౌరవాధ్యక్షులు బత్తుల దామోదర్‌రెడ్డి అన్నారు.ఈ అక్షరలక్షల విలువైన పుస్త కాలు విద్యార్థుల్లో పఠనా సక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.సహృదయ స్ఫూ ర్తితో గ్రంథాలయ పుస్తక సంచయాన్ని రాజా నాయక్ తండాకు అందజేసే అవ కాశాన్ని విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అస్తిత్వం ఎన్‌జీఓ(హైదరాబాద్), సూర్యాపేట వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొండ మల్లారెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



ఆయాను నియమించాలి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని బొల్లంపల్లి అంగన్వాడీకేంద్రంలో ఆయాను నియమించాలని నాయకులు కేశారపు రాహుల్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఆయాలకు నోటిఫికేషన్ వేసి ఆరేండ్లు దాటినా నేటివరకు అంగన్వాడీ కేంద్రంలో ఆయాను ఏర్పాటు చేయలేదన్నారు.గృహలక్ష్మీ పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేయాలని కోరారు.ఆయన వెంట నితిన్, కార్తీక్, నిశాంత్, మధు,సతీష్ ఉన్నారు.



22న మహాధర్నాను జయప్రదం చేయండి

- కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్గూరి గోవింద్, మడ్డి అంజిబాబు అధ్యక్షతన జరిగిన పోస్టర్ ఆవిష్కరణ లో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. తాళ్ల ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు,చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారని వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. 2023- 24 బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మునుగోడు ఉపఎన్నికలలో కేటీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని పేర్కొన్నారు. ఇంకా సంఘానికి చెందిన 18 డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఈనెల 22 న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యూ.వెంకట నరసయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బగాని భిక్షం, గుణగంటి కృష్ణ, కొండ అన్నపూర్ణ ,జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల కృష్ణ,బట్టిపల్లి నాగమల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి తండ రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కారింగుల సైదమ్మ, నోముల వెంకన్న ,బెల్లంకొండ ఇస్తారి, దోనేటి పిచ్చయ్య, బోడ సైదులు, సంఘం సీనియర్ నాయకులు కలగాని సోమయ్య, ఆకుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడికృష్ణ డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈనెల 22 వరకు రిలే నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని, మొలకల పల్లిజానీ, బొడ్డు మహేష్‌మాదిగ,బొడ్డు నాగార్జున, లింగయ్య, బొడ్డుసందీప్, ములకలపల్లి నరేష్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-మద్దిరాల

ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 56.21 లక్షలతో అదనపు తరగతి నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం మండలకేంద్రంతో పాటు మండలంలో వివిధ గ్రామాల నుండి ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘానికి రాజీనామా చేసి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగంలో చేరారు. చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ.రజాక్, ఎంపీపీ గుండ్ల ఉపేంద్రవెంకన్న, జెడ్పీటీసీ కన్నా సురంభా వీరన్నగౌడ్, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వైస్ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్నగౌడ్,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ సురేందర్‌నాయక్,మండల గ్రంథాలయ చైర్మెన్ కోడి శ్రీనివాస్, సర్పంచ్ ఎస్ఏ ఇంతియాజ్, రజాక్, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణ మూర్తి, ఎంపీడీవో సరోజ,తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంఈఓ రాములునాయక్ పాల్గొన్నారు.

సైదులు మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

నవతెలంగాణ-మద్దిరాల

మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, రాంపాక సైదులు మృతి ఆ పార్టీకి తీరనిలోటని టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య అన్నారు.ఆదివారం రాత్రి సైదులు అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం ఆయన మృతదేహంపై నర్సయ్య పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి పచ్చిపాల వెంకన్నయాదవ్, మండలఅధ్యక్షులు ముక్కాల అవిలమల్లుయాదవ్, జీఎంపీఎస్ మండల ఉపాధ్యక్షుడు భూతం వీరన్న,జిల్లా నాయకులు కసనబోయిన లింగయ్య, జి.యాకన్న, రాంపాక వెంకన్న, జక్కి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- ఆరు రూట్లు ఏర్పాటు
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో నిర్వహించే టెట్ పరీక్షను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ యస్.వెంకట్రావ్ అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 15 న టెట్ పరీక్ష నిర్వహణ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, వెంకట్‌రెడ్డితో కలిసి మాట్లాడారు.పేపర్ (1) ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని సూర్యాపేట 30, అలాగే కోదాడలో 1 కేంద్రం మొత్తం 31 కేంద్రాలు ఏర్పాటు చేయడం చేశామన్నారు.సూర్యాపేటలో 7200 మంది అలాగే కోదాడలో 197 మంది మొత్తం 7397 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు.అదేవిధంగా మధ్యాహ్నం నిర్వహించే పేపర్ (2) పరీక్షకు సూర్యాపేటలో 28 కేంద్రాలు, కోదాడలో 1 కేంద్రం మొత్తం 29 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటలవరకు పరీక్ష నిర్వహించామని తెలిపారు.సూర్యాపేటలో 6654 మంది, కోదాడలో 10 మంది మొత్తం 6664 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణ సందర్భంగా ఆరు రూట్లు ఏర్పాటు చేశామన్నారు. అన్నికేంద్రాల్లోనూ సీసీకెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. పరీక్ష రోజున అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ తప్పక అమలు చేయాలని, నిరంతర విద్యుత్,తాగునీరు, ఏఎన్ఎంతో మెడికల్ స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులు ఇబ్బంది పడకుండా రూట్ల వారీగా బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగా చీఫ్ సూపరింటెండెంట్లకు పరీక్ష నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు.పరీక్ష నిర్వహణకు 31 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, అలాగే జిల్లా అధికారులు, 123 మంది హాల్ సూపరింటెండెంట్లు, 309 మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించామని తెలిపారు.పరీక్ష నిర్వహణలో సమస్యలు ఉత్పన్నం కాకుండా అనుబంధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఈ ఓ అశోక్, డీఎస్పీ రవి, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలో ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో వర్షాలు పడుకున్నందున అంటు వ్యాధులు, జ్వరాలు ప్రబలకుండా వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డితో కలిసి మాట్లాడారు.వ్యవసాయ సీజన్ కావడంతో నిరంతరం వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందించాలన్నారు.జిల్లాలో వర్షాలు పడుతున్నందున వైద్యాధికారులు కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి పీహెచ్‌సీలో మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. అర్జీదారుల నుండి 39 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఎక్కువగా భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు 33, అలాగే ఇతర శాఖలకు సంబంధించి 6 దరఖాస్తులు అందా యన్నారు.ఆ దరఖాస్తులను పరిశీలన చేసి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, ఏడీఓ రామారావునాయక్, డీఏహెచ్ఓ శ్రీధర్‌గౌడ్, డీపీఓ యాదయ్య, సీపీఓ జి.వెంకటేశ్వర్లు, సంక్షేమ అధికారులు జ్యోతిపద్మ, శిరీష, శంకర్, అనసూర్య జిల్లా అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

చాకలి అయిలమ్మ జీవితం మహిళాలోకానికి ఆదర్శం

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం మహిళా లోకానికి ఆదర్శమని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ అన్నారు.ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలో ఐద్వా ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీర తెలంగాణ పోరాటం భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన వీర తెలంగాణ పోరాటంలో దున్నేవారికి భూమి ఇవ్వాలని పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు, కుల,మత ప్రాంతీయ విభేదాలకు అతీతంగా సాగిన చారిత్రాత్మక పోరాటం వీర తెలంగాణ సాయుధ పోరాటమన్నారు.అటువంటి మహోత్తర పోరాటానికి బీజేపీ మతం రంగు పులిమే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వెంకటమ్మ, మల్లమ్మ కవిత, మంజుల,పద్మ, వాణి,పుష్ప పాల్గొన్నారు.



బీహెచ్‌పీఎస్ మండలఅధ్యక్షునిగా దేవదానం

నవతెలంగాణ-చివ్వెంల

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి చివ్వెంల మండల అధ్యక్షునిగా గుంజలూరు గ్రామానికి చెందిన బొల్లికొండ దేవదానం నియమితులయ్యారు.ఈ మేరకు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా చివ్వెంల మండల అధ్యక్షునిగా ఎన్నికైన బొల్లికొండ దేవదానం మాట్లాడుతూ తనపై నమ్మకంతో చివ్వెంల మండల అధ్యక్షునిగా నియమించిన సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్,రాష్ట్ర నాయకులు కొల్లూరి ఈదయ్యబాబు, జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపియాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో భారతవికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.



ముత్యాలమ్మ జాతర ప్రభలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో రెండో రోజు జరుగుతున్న రెండవ ముత్యాలమ్మ జాతర వేడుకలకు సంబంధించి ఎల్ఈడీ లైట్లు అలంకరించిన ఎడ్ల బండ్ల ప్రభలను హుజూర్‌నగర్ శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి,కోదాడ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ లు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్ నాదరెడ్డి బెల్లంకొండ అమర్ అట్లూరి హరిబాబు గుండా పని కుమారి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ముత్యాలమ్మ జాత రకు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముత్యాలమ్మ గుడి వద్దకు సీసీరోడ్డు వేయించానని తెలిపారు.మరో రూ.10 లక్షలు కూడా ముత్యాలమ్మ గుడి దగ్గర అభివృద్ధి పనులకు ఇస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎరగని నాగన్నగౌడ్, పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్,కౌన్సిలర్ కోతిసంపత్‌రెడ్డి, జక్కుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి కొండగడుపుల శ్రీను మాదిగ డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని ప్రసంగించారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ఈనెల 18 నుంచి జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోతరాజు భానుప్రకాష్, పోతరాజు మహేష్, గడ్డం నిఖిల్, గోపాలకృష్ణ, మిర్యాల వేణు తదితరులు పాల్గొన్నారు.

‘సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం’

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు.సోమవారం బండరామారంలో గ్రామానికి చెందిన రుద్ర కౌసల్యకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.36వేలు, సూర్యతండాకు చెందిన లాకావత్ శాంతికి రూ.22వేల చెక్కులను అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకునాయక్, ఉప్పలయ్య రమేశ్, సైదులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి కారు బోల్తా

చివ్వెంల: వేగంగా వెళ్తున్న ప్రభుత్వ వాహనం అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన మండలపరిధిలోని తిరుమలగిరి వద్ద చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆదివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సుజాత హైదరాబాద్ నుండి విజయవాడకు వెళుతున్న సమయంలో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. రాత్రి సమయం కావడంతో కారు వేగంగా వెళ్లడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో న్యాయమూర్తి, సిబ్బందికి గాయాలు కావడంతో సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

టీడీపీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

నవతెలంగాణ-కోదాడరూరల్

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నంబూరి సూర్యం, రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, నలగొండ ఎంపీ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ, చిలుకూరు మండలఅధ్యక్షులు గురవయ్య, గుండునాగేశ్వరరావు పాల్గొన్నారు.

జాగృతి విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ - భువనగిరి

పీజీ ఎంట్రెన్స్ ఎమ్మెస్సీ డాటా సైన్స్ ఫలితాల్లో జాగృతి విద్యార్థులు డేటా సైన్స్ సబ్జెక్టులో తమ ప్రతిభను చూపి రాష్ట్రస్థాయి అత్యంత ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి వారికి సోమవారం అభినందనలు తెలిపారు. బొడ్డుపల్లి కావ్య 64 ర్యాంకు, సౌమ్య 68వ ర్యాంకు నరగోని పూజ ఎనిమిదవ ర్యాంకు, ఎం శివ భార్గవ్ 128 ర్యాంకు, చెరుపల్లి జ్యోష్ణ 164 ర్యాంకు, లింగాల మౌనిక 192 ర్యాంకులు, జ్యోతి 290,దాసరి శ్రావణ్ రెడ్డి 300 ర్యాంకు, బింగి నిఖిత 470 ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ మణిపాల్ రెడ్డి అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

బీఆర్ఎస్ నాయకులు, అసత్య ప్రచారాలు మానుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు సూదగని సత్యరాజయ్య అన్నారు. ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో సోమవారం సిపిఐఎం సభ్యుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐఎం కు చెందిన వారు,బీఆర్ఎస్ పార్టీలో చేరారని, పత్రిక ప్రకటనలు, సోషల్ మీడియాలో ,అసత్య ప్రచారం చేస్తున్నారని తప్పుడు ప్రచారాన్ని మానుకోవాన్నారు .బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గుతుందని పెద్ద నాయకుల దగ్గర మెప్పు కోసం, సీపీఐ(ఎం) పార్టీ పేరు వాడుకోవడం మంచిది కాదని హెచ్చరించారు. డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఒక్కరు కూడా సీపీఐ(ఎం) నాయకులు లేరని స్పష్టం చేశారు. చేరిన వారిలో ఎవరికైనా పార్టీ సభ్యత్వం ఉందా? ఎక్కడైనా పార్టీ కార్యక్రమాలలో పాల్గొన్నారా? అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల కార్య వర్గ సభ్యులు బుగ్గ .నవీన్, శాఖ కార్యదర్శి కారె.రాజు, సిరిగిరి. స్వామి, సైదాపురం. ప్రశాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా బేకరీల నిర్వహణ

- **కేకులు, బిస్కెట్లు తయారీకి నల్ల నీటిని, పగిలిపోయిన గుడ్ల వాడకం**



నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఉరుకుల పరుగుల జీవితంలో ఆకలేస్తే అన్నం తినడానికి హోటల్‌కి వెళ్లడం జరుగుతుంది. పాఠశాలలోని విద్యార్థులు, కళాశాలలోని విద్యార్థులు ఈ మధ్యకాలంలో ఫ్రెండ్‌షిప్‌లు, బర్త్‌డే పేరుతో బేకరీ ఫుడ్‌ను ఎక్కువగా తింటున్నారు. బేకరీలలో అపరిశుభ్రమైన వాతావరణం ఉంటుంది. బేకరీలలో మంచినీటికి బదులు నల్ల నీటిని వాడి బిస్కెట్లు తయారుచేస్తారు. కేక్ క్రీమ్ తయారు చేయడానికి వాడే కోడిగుడ్లు పగిలిపోయినవి తక్కువ ధరలో ఉండే విధంగా వాడుతూ ఎక్కువ లాభం ఉండేలాచూస్తున్నారు. బేకరీలలో పనిచేసే కార్మికులు చాలామంది గుట్కా ,సాగర్ , పాన్ లాంటివి వేసుకుంటారు. అవి తింటూనే కేకులు, ఇతర తినుబండారాలు తయారు చేస్తున్నారు. ఇలాంటి వాటిపై నిఘా వేయాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడా కూడా తనిఖీలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు.

బేకరీలో తినుబండారాలను తింటున్న ఎలుకలు

జిల్లా కేంద్రంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తా పక్కనే బేకరీలో ఎలుకలు తినుబండారాలను యథేచ్ఛగా తింటున్నాయి. మళ్లీ వాటిని షాపులో పెట్టి విక్రయిస్తున్నారు. ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వాతిని సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ



- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ- భువనగిరిరూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల పోరాటంగా వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ఆరోపించారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గునుగుంట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ హాజరై, మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముస్లిం రాజుకు వ్యతిరేకంగా కేవలం హిందూవులే పోరాడినట్టు తప్పుగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. షేక్ బందగీ ముస్లిం రాజుకు వ్యతిరేకంగా ఆనాడు పోరాటం చేశారని గుర్తు చేశారు. సెప్టెంబర్ 17 వరకు గ్రామ గ్రామాన నిర్వహిస్తున్న పోరాట వార్షికోత్సవాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను 13, 14 తేదీల్లో బస్వాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఈ రాజకీయ శిక్షణా తరగతుల్లో పార్టీ సభ్యులందరూ కూడా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులలో ఆ పార్టీ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఏరియా కార్యదర్శి ముచ్చపతి బాలయ్య, నాయకులు ఎండి. జాహంగీర్, కడారి కృష్ణ, గంగనబోయిన పాండు, బుల్లెపల్లి కిషన్ పాల్గొన్నారు.

భయబ్రాంతులకు గురిచేసి సమ్మెను ఆపలేరు

- **సీఐటీయూ అధ్యక్షులు దాసరి పాండు**



భువనగిరిరూరల్



ఆలేరుటౌన్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను భయబ్రాంతులకు గురిచేసి తాళాలు పగలగొట్టి సెంటర్లో సెంటలు నడిపినచో పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరిగినా ప్రభుత్వ బాధ్యత వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. సోమవారం భువనగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా అంగన్వాడీలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా



యాదగిరిగుట్టరూరల్

అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ గత నెల రోజుల క్రితమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టిన అధికారుల మీద కేసులు బుక్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమా కుమారి నాయకులు సత్యలక్ష్మి శ్యామల పద్మ సరోజ భాగ్య శ్రీలత భువనేశ్వరి జయమ్మ అంజమ్మ లు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన కోరికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం ఏ. ఏక్బాల్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు 26 వేల జీతం ఇవ్వాలని,ఈ ఎస్ ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్ డీవైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్ ,అంగన్వాడి సెక్టార్ అధ్యక్షురాలు గంగుల రమ, లక్ష్మి, పద్మావతి, బైరి.మంజుల , అనిత,పర్వీన్ సుల్తానా ,సరిత, అనురాధ తో పాటుగా వివిధ సెక్టార్ల లోని టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : అంగన్వాడీ కేంద్రాలలో సంవత్సరాల నుండిఉద్యోగం చేస్తున్న టీచర్లకు ఆయాలకు కనీస వేతనం లేక పూట గడవడం చాలా కష్టంగా మారిందని నిత్యావసర ధరలు పెరుగుతున్న వారి జీతాలు మాత్రం ప్రభుత్వం పెంచడం లేదని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. సోమవారం ప్రారంభమైన అంగన్వాడీల సమ్మెకు హాజరై సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కార్మిక సంక్షేమ ప్రభుత్వంగా చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సునంద వసంత జంగమ్మ రుక్మిణి,పారిజాత, మంజుల అన్నపూర్ణ స్వాప్న కల్యాణి హేమలత పద్మ మంగ చంద్రకళ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, పుప్పాల గణేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం, యాదగిరిగుట్ట మండల కేంద్రంలో అంగన్వాడీ సమ్మె నీ ప్రారంభించి వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులపై పనిబారం పెరిగిందని, కానీ కనీస వేతనం అమలు కావడం లేదని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షురాలు పెంట శోభ, జిల్లా కమిటీ సభ్యురాలు కుసుమ కళ్యాణి, నాయకురాలు గుడ్ల సునీత గడ్డం పాపమ్మ రాంపల్లి వరలక్ష్మి, రమాదేవి, కే శోభారాణి,సరిత, విజయలక్ష్మి, సిహెచ్.సునీత, సువర్ణ, సత్యలక్ష్మి, శోభ ఎన్.శోభ, మంగ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగుల నిరవదిక సమ్మెను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ ప్రారంభిస్తూ అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన కోరికలను తీర్చి వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ తూటి వెంకటేశం మండల నాయకులు గడ్డమీది నరసింహ అంగన్వాడీ టీచర్స్ ఆయాలు పల్లెపాటి శ్యామల, పుట్ట సునీత, స్వరూప, రజిని, సరిత, స్వప్న లావణ్య భాగ్య జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నాం

- **తస్మాస్ జాగ్రత్త, తప్పుడు కూతలు కూస్తే ఊరుకునేది లేదు**
- **ఎమ్మెల్యే గొంగడి సునీత**



నవతెలంగాణ -బొమ్మలరామారం

నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా హామీలన్నీ నెరవేర్చేందుకు తాను చిత్త శుద్ధితో పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం బొమ్మలరామారం మండలంలోని జలాల్పూర్ గ్రామంలో కురుమ సంఘం దేవాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాజీపేట చౌరస్తా నుండి జలాల్ పూర్ మీదుగా ఎర్రగుంట వరకు రూ. కోటీ 2లక్షలు , తిమ్మాపూర్ గ్రామంలో ప్రైవేట్ స్కూల్ నుండి కరకపట్ల రోడ్డు వరకు 5కోట్ల 5 లక్షలు, బోటి తండా నుండి లక్ష్మంపూర్ రోడ్డు వరకు రెండు కోట్లు ఒక లక్ష రూపాయలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. పల్లెల్లో నిద్ర పోతే పల్లె సమస్యలు తెలుసుకోవడం సిగ్గుచేటు అన్నారు.కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్టుగా మాటలు మాట్లాడితే ఊరుకునే పరిస్థితి లేదని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. గ్రామీణ పల్లెల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఓర్వలేక నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకునే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, సింగిల్ విండో చైర్మన్ బాల్ నరసయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు ప్రజల నుండి 16 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని వారు జిల్లా అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ 12, మున్సిపాలిటీ 2, జిల్లా పంచాయతీ, పోలీసు శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలను అరికట్టి నాణ్యమైన మేలు జాతి గొర్రెలు ఇప్పించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీలో ఈ ల్యాబ్ ఎంట్రీలో వరుసగా ఉన్న గ్రామాలు, లబ్దిదారుల జాబితా కాదని స్థానిక ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన వారికి ముందుగా గొర్రెలు ఇప్పించాలని పశు సంవర్ధక శాఖ అధికారులపై ఒత్తిడి చేయడం మానుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు.సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ బాస్కరరావుకు ప్రజావాణిలో జీఎంపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాయ ఆయనమాట్లాడుతూ గొర్రెల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన గొల్ల,కుర్మలకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు.గొర్రెలు చూపిస్తామని మధ్య దళారులు గొల్ల,కుర్మల నుండి ఆటో కిరాయిలు,డీసిల్ ఖర్చుల పేరుతో రోజుకు మూడు నుండి నాలుగు వేల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ప్రయాణంలో ట్రాన్స్‌పోర్టు యజమానులు ఒక్కో డీసీఎం వాహనంలో ఆరు,ఏడు యూనిట్లు లోడు చేయడం వల్ల దారిలో రెండు మూడు జీవాలు చనిపోతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం,సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ,బీమనబోయిన మహేష్,సైదులు, చంద్రయ్య,గోపయ్య,రామచంద్రయ్య పాల్గొన్నారు.

సేవాలాల్ గుట్టను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ - రాజాపేట

రాజాపేట మండలంలోని పుట్టగూడెంతండా గ్రామానికి సంబంధించిన సేవాలాల్ గుట్ట సర్వే నెంబర్ 330/1 లావని పట్టా భూమిని అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై వెంటనే చర్య తీసుకోవాలి పని కోరుతూ సోమవారం తండా వాసులు కలెక్టర్ కి, రాజపేట ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేశారు. గత 30 సంవత్సరాల నుండి సేవాలాల్ గుట్ట పైన సంత్ శ్రి శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు గుట్టపైన చేసుకొని వనభోజనాలకు వెళ్తుంటాం. ఎలాంటి సేద్యానికి పనికిరాని గుట్ట రాళ్లు బండలు ఉన్న ఈ భూమిని అక్రమంగా పట్టా పాస్ బుక్ తెచ్చుకున్న వట్టిపల్లి సుదర్శన్‌పై చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి రాములు నాయక్,. గ్రామ పెద్ద లచ్చనాయక్, రాంజీ నాయక్ చౌహాన్, మాన్య నాయక్ ఉప సర్పంచ్ మంచ్య నాయక్. రమేష్ నాయక్,సూర్య నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిఉన్న లారీని బైక్ ఢీకొని తండ్రీ, కూతురు మృతి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొని తండ్రి ,కూతురు మృతి చెందిన సంఘటన పట్టణ పరిధిలోని న్యూ డైమెన్షన్ పాఠశాల సమీపంలో జరిగింది. స్థానికులు, పోలీసులుతెలిపిన ప్రకారం ...హైదరాబాద్ అంబార్ పెట్ కు చెందిన మోర హరి(35) తన ద్విచక్ర వాహనంపై బొల్లెపల్లి అత్తారింటికి నుంచి హైదరాబాద్ తిరుగు పయనమయ్యాడు. తెల్లవారుజామున భువనగిరి పట్టణ బైక్ శివారులోని రాగానే లారీ రోడ్డుపై ఆగి ఉంది. గమనించకుండా అతివేగంతో లారీని వెనక నుంచి ఢీకొట్టాడు. హరి కూతురు ప్రణవి అక్కడికక్కడే మృతి చెందగా, అతని భార్య అశ్విని ,కొడుకు మోహిణీత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలిస్తుండగా హరి మార్గ మధ్యలో మృతి చెందాడు. ప్రణవి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

విద్యాశాఖలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరగా, సోమవారం సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గోదా శ్రీరాములు మద్దతు తెలిపి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే కాంట్రాక్టు వ్యవస్థ అనేది ఉండదని గొప్పలు చెప్పిన సీఎం కేసీఆర్ కనీసం ఆ కాంట్రాక్టు ఉద్యోగులకు సరిపడా వేతనాలు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల నయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మాట భాస్కర్, కోశాధికారి శ్రావణ్, రవి ప్రసాద్ జిల్లా నాయకులు నాగార్జున, తిరుపతి, యాదగిరి, మోహనా చారి, శ్రీనివాస్ మహేష్, శివరంజని, కవిత, చైతన్య, సునీత, రేణుక, సంజీవ పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని రాయగిరి గ్రామంలో సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో ఆదివారం సాయంత్రం ఎస్ వి డెక్కన్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఎడ్ల వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా ఎండి బాబా, సామల వినయ్ కుమార్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు వివిధ రకాల వంటకాలతో తినిపించారు.తిమ్మాపురం ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, మునీర్, పరమేష్ కుమార్ , దొంకెన ప్రభాకర్ గౌడ్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని ట్రైమ్స్ కళాశాలలో రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ శేక్ హమీద్ పాశ అధ్యక్షతన విద్యార్థులకు సీపీఆర్ పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మెన్‌దిడ్డి బాలాజీ , సీపీఆర్ ట్రైనర్ డాక్టర్ హేమంత్ మాట్లాడుతూ. సిపిఆర్ పై యువకులకు,విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సోను,ఉపాధ్యాయులు గోవింద్,రఫీ,శిరీష, పాల్గొన్నారు.

పీఏసీఎస్ భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం శివారులో, యాదగిరిగుట్ట సమీపంలో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనానికి సోమవారం చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు బీర్లశంకర్, బైరగాని పుల్లయ్య గౌడ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కార్పొరేషన్ నిధులు ఎస్టీల అభివృద్ధికే చేయించాలి

నవతెలంగాణ - రాజాపేట

ఎస్టీ కార్పొరేషన్ వల్ల మంజూరైన నిధులు కేవలం ఎస్టీ గ్రామ పంచాయతీలగ్రామాలభివృద్ధి కోసం కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ విభాగం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి గిరిజనులేని ప్రాంతానికి రెండు కోట్ల పది లక్షల రూపాయలు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు మూడవత్ రాంజీ నాయక్ , కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బీబీనగర్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ , ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు రాములు నాయక్, బిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు .

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- **సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు**

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఆశావర్కర్ల ను అక్రమంగా అరెస్టు చేసి ఉద్యమాలను ఆపలేరని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. సోమవారం రోజున ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాదులోని మెడికల్ అండ్ హెల్త్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాకు బయలుదేరుతున్న మండల టౌన్ లో ఉన్న ఆశ వర్కర్ల రాస్తా రోకో చెస్తున్న ఆశా వర్కర్లను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పని చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, ఫిక్సెడ్ వేతనం నిర్ణయించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిని వ్యక్తిగత పూచి పై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ జిల్లా యూనియన్ అధ్యక్షురాలు లలిత, మండల అధ్యక్షురాలు జ్యోతి, చంద్రకళ, అలివేల, సప్న సుజాత, అరుణ, పుష్పపాల్గొన్నారు.



అధ్యాపకుడికి సన్మానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు, వాణిజ్యశాస్త్రం బోధిస్తూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నడాక్టర్ చిందం సత్యనారాయణ కి, గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డు ఇటీవల అందుకోగా , సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో షాలువతో ఘనంగా సన్మానించారు. అవార్డు గ్రహీతకు అభినందనలు తెలియజేస్తూ, ఈ అవార్డు రావడం కళాశాలకు గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజు , వెంకటేశం ,కే .హరిత, నందకుమార్, మల్లేశం, విద్యాసాగర్ ,ముత్యాలు ,నాన్ టీచింగ్ స్టాఫ్ ఫయాజ్, ఉదయ భాస్కర్, శ్రీనివాస్, సైదులు, రమేష్, ఉపేంద్ర పాల్గొన్నారు.

క్రీడలు జాతీయ భావాన్ని పెంపొందిస్తాయి

- **పంజాల రామాంజనేయులుగౌడ్**

నవతెలంగాణ - భువనగిరి

క్రీడలు జాతీయ భావాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల మైదానంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన రాజీవ్ క్రికెట్ ట్రోఫీ 2023 ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఆయన ముందుగా ఫైనల్ కు చేరుకున్న ట్రైమ్స్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి పోటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్,జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు మంగ ప్రవీణ్, సీనియర్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్, దర్గాయి హరిప్రసాద్, పోటోల శ్యామ్ గౌడ్,ఎండీ అవెస్ చిస్తీ, పంజాల వెంకటేష్ గౌడ్, నిర్వాహకులు ఎండీ షరీఫ్, పాండాల శరత్, ఎండీ మసూద్ పాల్గొన్నారు.

ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం ఉద్యమం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ పోరాటం ఉధృతంగా మారింది.ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ దశల వారీగా ప్రణాళిక సిద్ధం చేసింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ , రాష్ట్ర అసెంబ్లీ 1952లో ఏర్పడినప్పుడు ఆలేరు అసెంబ్లీ ఏర్పడినది. ఆరోజు నుండి నేటి వరకు, అన్ని రంగాలలో విద్యారంగం, వైద్యరంగం, పరిశ్రమరంగం, వ్యాపార రంగంలో వెనకబడి పోయింది.ఆలేరు అభివృద్ధి జరగాలంటే ఒక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదు. ఆలేరును రెవెన్యూ డివిజన్గా ఉండే అన్ని అర్హతలు ఉన్నాయి. ఆలేరు అసెంబ్లీ నియోజనవర్గ కేంద్రం, మున్సిపాలిటీ కేంద్రం, జాతీయ రహదారిపై వున్న ప్రాంతం,పరిపాలన సౌలభ్యం కోసం ఆలేరు, యాదగిరిగుట్ట, రాజాపేట, మోటకొండూర్ ,గుండాల ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతం. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే దాదాపు 25 ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పడతాయి. ఆలేరు అభివృద్ధి జరిగే అవకాశం ఉన్నది. యువతకు ,ప్రజలకు వివిధ మార్గాల ద్వారా ఉపాధి దొరికే అవకాశం ఉన్నది. గతంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కార్యక్రమాలను నిర్వహించారు. ఎం.ఆర్.ఓ ఆఫీస్ వద్ద ధర్నాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, జిల్లా కలెక్టరేట్ కి వినతిపత్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతి పత్రాలు అందజేశారు శాసన సభ్యురాలు, గొంగిడి సునీతామహేందర్ రెడ్డి స్థానిక అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో త్వరలో ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండేండ్లు అవుతున్నా ఇంతవరకు దీనికి సంబంధించిన ప్రభుత్వ ప్రకటన రాలేదు. కార్యరూపం దాల్చలేదు . ఎమ్మెల్యే సునీత ఆలేరు ప్రజలకు హామీఇచ్చిన ప్రకారం వెంటనే స్పందించి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని కలిసి ,ఆలేరు రెవిన్యూ డివిజన్ కి సంబంధించిన ప్రభుత్వ ప్రకటన ఇప్పించాలని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నారు.రెవెన్యూ డివిజన్ సాధారణ కోసం ఈ నెల12న ఉదయం 10.00 గంటలకు ఆలేరు పట్టణం శ్రీ కనకదుర్గాదేవి ఆలయం నుండి తహసీల్దార్‌కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ రాష్ట్ర పాలనాధికారికి వినతి

ఆలేరు నియోజకవర్గ కేంద్రట, రెవెన్యూ డివిజన్ గా, ఏర్పాటు చేయాలను కోరుతూ, ఆలేరు మాజీ శాసనసభ్యులు, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్, డాక్టర్ కుడుదల నగేష్ సోమవారం హైదరాబాదులోని సచివాలయంలో, రాష్ట్ర ప్రభుత్వ పాలన అధికారి (సి ఎస్) శాంతి కుమారిని ఆమె చాంబర్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఆలేరు రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు

నవతెలంగాణ
నల్లగొండ రీజియన్
4
మంగళవారం | సెప్టెంబర్ 12,2023 | www.navatelangana.com

పాఠశాలలో అక్రమంగావిద్యుత్ స్తంభాలు నాటిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

అక్రమంగా పాఠశాలలో విద్యుత్ స్తంభాలు నాటిన కాంట్రాక్టర్ సతీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాఠశాల కరస్పాండెంట్ రేవ ఎస్ జూడ, అఖిలపక్ష నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు అత్త హర్ , ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఇమ్రాన్‌లు మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా పాఠశాలలో 33 కెవి కరెంట్ వైర్లు నాటడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కు, భువనగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇంత జరుగుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు.

గురుకుల పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి పట్టణంలోని వశిష్ట పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రారంభించారు.నాగారం మండలానికి కేటాయించిన బాలుర గురుకుల పాఠశాల జూనియర్ కాలేజి ను తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్,వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, తిరుమలగిరి,నాగారం ఎంపీపీలు నెమరుగోమ్ముల స్నేహలత,కూరం మణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యానాల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల సమగ్రాభివృద్ధే ధ్యేయం



నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వధ్యేయమని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని తాళ్ళ సింగారంలో మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలో సుమారు రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డైనింగ్‌హాల్, తరగతి గదులను ప్రారంభించారు.అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి సుమారు 250 మంది విద్యార్థులకు రూ.1.5 లక్షల వ్యయంతో విద్యార్థులకు అందించే స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అనేక సంక్షేమ పథకాలు అయిన రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ, గృహలక్ష్మి ,మన ఊరు -మనబడి ఆసరా పింఛన్లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత దేశంలో సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి భేటీ రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు అంతకుముందు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్ సురేందర్‌నాయక్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి,ఎంపీటీసీలు పన్నాల రమా మల్లారెడ్డి,తండు రేణుక, ఎంపీడీఓ ఇందిర, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంఈఓ రాములునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య,ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులు, పరమేష్,బద్దం వెంకట్‌రెడ్డి, చౌగాని లింగయ్య పాల్గొన్నారు.

కేటీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి

- కల్లుగీత కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

కల్లుగీత కార్మికుల సమస్యల ను పరిష్కారం చేస్తామని మునుగోడు ఉప ఎన్నికల్లో మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈనెల 22వ తేదీన హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ వద్ద జరిగే మహాధర్న కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం అంబేద్కర్ భవనంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. తాళ్ల ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది.రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టి మోకులు ఇవ్వాలని,సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023- 24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలనిడిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలలో ఇచ్చిన 18 డిమాండ్ల హామీని అమలు చేయాలనిపేర్కొన్నారు. 22 న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేజీ కేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండా వెంకన్న, చౌకాని సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యూ.వెంకట నరసయ్య, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్,రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప్పల గోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు కొప్పు అంజయ్య,జిల్లా సహాయ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్,జేర్రిపోతుల ధనుంజయ గౌడ్, మతాల లింగస్వామి, నర్సింగ్ సైదులు, బోల్లేపల్లీ రమేష్, కర్నాటక లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోషన్ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ప్రతి అంగన్వాడీ కేంద్రం ద్వారా మెరుగైన సేవలు అందాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోషన్ మహోత్సవం నిర్వహణ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంకతో కలిసి మాట్లాడారు. గర్భిణి స్త్రీలు, బాలింతలు అలాగే పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. పిల్లలకు సకాలంలో ఇమ్యునైజేషన్ జరిగేలా చూడాలని అలాగే పోషణ మాసోత్సవంలో భాగంగా ఈ నెల 30 వరకు షెడ్యూల్ ప్రకారం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం అనుబంధ శాఖల అధికారులు కలసి సమిష్టి కృషి చేయాలని సూచించారు. పోషణ మాషోత్సవాలలో భాగంగా పిల్లల ఎత్తు బరువులు పరిశీలన అనంతరం తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలు, వయసుకు తగ్గ ఎత్తు, బరువు లోపం ఉన్న పిల్లలను గుర్తించి, గుడ్లు బాలామృతం అందేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పోషక విలువలు కలిగి ఉన్న చిరుధాన్యాల పట్ల వ్యవసాయ విస్తరణాధికారుల ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కల్పించాలని సూచించారు .కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని జ్యోతి పద్మ పోషణ మాసంలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో వివరించడం జరుగుతుందని మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు తప్పక అందించాలని అలాగే ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారం అందిం చడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య కరమైన పిల్లల పోటీలతో పాటు పోషణతో పాటు చదువు పై కృషి చేస్తున్నామని అన్నారు. మిషన్ లైఫ్ ద్వారా పోషకాహారాన్ని మెరుగు పరచడం జరుగుతుందని వివరించారు. గిరిజన ప్రాంతాలలో పోషకాహారం పై ప్రత్యేక అవగాహన కల్పించడం జరుగుతుందని , కిషోర బాలికలలో రక్తహీనత పై అవగాహన, రోజువారి చేపట్టే పోషణ మాస కార్యక్రమాలలో ఆశ, ఏఎన్ఎం, పంచాయతీ సెక్రెటరీ, స్వయం సహకార సంఘ సభ్యులు , అంగన్వాడీ టీచర్స్ చురుకుగా పాల్గొని సమతుల ఆహారానికి పాలు, గుడ్లు చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు.అనంతరం అధికారులతో కలిసి పోషణ్ మా గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎఫ్ డి కిరణ్ కుమార్ , డీఏఓ రామారావు నాయక్ , డిఎంహెచ్ఓ హర్షవర్ధన్ , మున్సిపల్ కమిషనర్ సూర్యాపేట రామానుజుల రెడ్డి , డీఈవో అశోక్ , డీఎస్ సీడీవో దయానంద రాణి, డీసీ ఎస్ఓ మోహన్ బాబు, డిటిడిఓ శంకర్ , డిపిఓ యాదయ్య, డివైసి ఈ ఇరిగేషన్ ప్రేమ్ చంద్ , డి ఎం సిఎస్ రాంపతి నాయక్ , డిస్టిక్ ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ మాధవ రెడ్డి , బీఎండబ్ల్యూ ఒ జగదీశ్వర్ రెడ్డి మరియు పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-చివ్వెంల

మండలకేంద్రంలో సోమవారం ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ చివ్వెంల కార్యాలయాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి, డీఈ మనోహర్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటేనే, ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజలకు త్వరగా అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీ, ఏఈ లింగానాయక్, సర్పంచులఫోరం మండల అధ్యక్షులు,గ్రామసర్పంచ్ జూలకంటి సుధాకర్‌రెడ్డి బీఆర్ఎస్ యువజన విభాగం మండలఅధ్యక్షుడు పుట్టగురువేందర్, సాగర్‌నాయక్, గుగులోత్ అనిల్‌నాయక్, ఖాశీం, కృష్ణారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి,ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనరసయ్య ఉమారాణిల ప్రథమ పుత్రుడు ఇమ్మడి సంతోష్ శ్రీలక్ష్మి శృంకల దేవి నూతన దంపతుల రిసెప్షన్ మహోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ఇమ్మడి ఎస్టేట్‌లో ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు.రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, నలగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వేడుకకు గాయకులు సునీత, కారుణ్యలు ఈ వేడుకలో పాల్గొని మంచి పాటలతో చూపరులను అలరించారు.ఎన్నో రకాల రుచికరమైన వంటకాలు పిల్లల కోసం వివిధ రకాల ఐస్ క్రీములు తేనేటిపానీయాలు వండించి ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేశారు.

సకాలంలో రైతులకు యూరియా అందించాలి

- మార్క్‌ఫెడ్ గోదామును పరిశీలించిన డీఎస్ఓ



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రస్తుత వర్షాకాలం సీజన్లో రైతులు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు సూచించారు సోమవారం మండలంలోని వెంకటాద్రిపాలెం ఇండస్ట్రియల్ ఏరియా లో ఉన్న మార్క్ఫెడ్ గోదామును వారు ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఇప్పుడు వరకు ఎంత యూరియా రావాల్సి ఉంది... ఏ మేరకు యూరియా వచ్చింది... సొసైటీలకు డీలర్లకు సరఫరా చేసిన వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున సాగు పనులు చురుకుగా సాగుతున్నాయని రైతులకు అవసరమైన యూరియాను అందించాలన్నారు. వచ్చిన యూరియాను వచ్చినట్టుగానే డీలర్లు, సొసైటీలకు కేటాయించిన ప్రకారం ఏరోజుకారోజు సరఫరా చేయాలన్నారు. సకాలంలో రైతులకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా అందించేందుకు అధికారులు ప్రణాళిక ప్రకారం నడుచుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఎస్ కే జావేద్, ఆర్ ఐ సురేందర్ సింగ్ మార్క్ ఫెడ్ గోదాం సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ



నవతెలంగాణ- కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రజల సాంప్రదాయానికి బోనాల పండుగని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో ప్రజలు నిర్వహించినటువంటి బోనాల వేడుకలో పాల్గొని వారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి ముత్యాలమ్మ తల్లి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు శ్రావణమాసంలో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని గ్రామ దేవతలు దీవెన ఇవ్వాలని కోరుతూ ప్రజలు జరుపుకునేటటువంటి బోనాల వేడుకలు జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ గంధం సురేష్, ఎలిమినేటి సాయి, కొడిదాల వెంకటయ్య, దీప్లాల్ నాయక్, తులసీరామ్ నాయక్, తోటపల్లి వెంకటయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులను లక్ష్యసాధన దిశగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదే



నవతెలంగాణ-తిరుమలగిరి

విద్యార్థులను లక్ష్యసాధనగా నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రం బాలాజీ ఫంక్షన్ హాల్ లో మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య ఆధ్వర్యంలో శిల్పి రియల్ ఎస్టేట్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. సుమారు 1000కి పైగా గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం మనఊరు -మనబడి పేరిట పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకి మెరుగైన బోధనాభ్యసన ప్రక్రియలు కల్పించి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలన్నారు. అవార్డ్ గ్రహీతలు 17 మంది ఉపాధ్యాయు లకు శుభాకాంక్షలు తెలిపి వారిని సన్మానించారు. వీరిలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా వేముల బాలరాజు, ఎం జానయ్య కే.ఉపేంద్ర, కె.రమేష్, జి.దుర్గాప్రసాద్ మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎస్ డి. దస్తగిరి, వై.మంగతాయామ్మ, వై.అన్నపూర్ణ, ఎం. సైదులు, జి.ఉపేందర్, జి.రవిబాబు ఏ.లింగయ్య, హసీనా ఎం. స్వరూప, ఆర్.యాదగిరి, కే.వెంకటరమణ జె.ఇందిర ఈ సందర్భంగా మండల విద్యాధికారి శాంతయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి అని వారి విధులను వారు గొప్పగా నిర్వర్తించినందుకు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం జరిగిందని అన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వహణకు సహకరించిన శిల్పి రియల్ ఎస్టేట్ ప్రతినిధులు సురేష్,యాకన్న, సైదులు, రమేష్‌లకు మండల విద్యాధికారితో పాటు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్, ఎంపీపీ స్నేహలత, తహసీల్దార్ రమణారెడ్డి, పంచాయతీ అధికారి మారయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పి ఆర్ టి యు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాములు, అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు తిరుమని యాదగిరి పాల్గొన్నారు.



యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్

నవతెలంగాణ-అర్వపల్లి

యూరియాను ఎరువులషాప్ యజమానులు అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్ హెచ్చరించారు.సోమవారం మండలంలోని మన గ్రోమోర్, భవ్యశ్రీ ఫర్టిలైజర్ దుకాణాలను, గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు.యూరియా వలన రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.మంగళవారం 100టన్నుల యూరియా దిగుమతి అవుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి, దుకాణాదారులు, రైతులు బొద్రబోయిన సైదులు తదితరులు ఉన్నారు.

చినుకు పడితే... చీకటే...

- శేరిబాయిగూడెం, కొండపాకగూడెంలో ఆరు నెలల నుంచి సింగిల్ ఫేజ్ విద్యుత్ కష్టాలు
- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు
- కొండపాకగూడెం సర్పంచ్ మల్లేశ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యుత్ రంగంలో దేశానికి తలమానికంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్న తరుణంలో ఇంకా సింగిల్ ఫేస్ విద్యుత్ కనెక్షన్లతో చినుకు పడితే. చీకటి మయంగా మారుతున్న గ్రామాలు సైతం ఉన్నాయి అనడంలో అతిశయోక్తి కాదు. ఉమ్మడి జిల్లా మంత్రి విద్యుత్ శాఖ మంత్రి కావడం . మండలం కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కొండపాక గూడెం షేరు బావి గూడెం గ్రామాలలో సాయంత్రం వేళల్లో చిన్న చినుకులు పడ్డ , గాలి దుమారం వచ్చిన. ఆ గ్రామాలు తెల్లారే వరకు అంధకారంలో మగ్గాల్సిందే , అసలే వర్షాకాలం ఆపైన కరెంటు కష్టాలతో. దోమలు స్వైర విహారం చేస్తు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దోమల దాడితో గ్రామంలో విష జ్వరాలు వచ్చి వేల రూపాయలు ఖర్చు అవుతుంద ని ఆ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చినుకు పడితే.. చీకటే

నంద్యాల అశోక్‌రెడ్డి, షేర్‌బావి గూడెం

.చినుకు పడితే కరెంట్ పోతుంది. సాయంత్రం వేళలో అయితే తెల్లారే వరకు కరెంటు రావడం లేదు. ఈ దుస్థితి గత ఆరు నెలల నుంచి నడుస్తుంది చినుకు పడితే చీకటిమయంలో మగ్గాల్సిన పరిస్థితి నెలకొన్నది. కరెంటు హెల్పర్ పని విధానం సరిగా లేకపోవడంతో గ్రామం చీకట్లో మగ్గుతుంది.



కరెంటు లేక అవస్థలు పడుతున్నాం

జెర్రిపోతుల సత్తయ్య గౌడ్, కొండపాక గూడెం రైతు

గత కొంతకాలంగా వర్షాలకు, గాలి దుమారానికి చెట్ల కొమ్మలు తీగల మీద పడి కరెంటు పోతే రాత్రి మొత్తం చీకట్లో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. దోమలు కుడుతూ. నిద్ర లేకుండా చేస్తున్నాయి. అధికారులు పట్టించుకోని కరెంటు సమస్యను పరిష్కరించాలి.



అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు

కొండపాక గూడెం సర్పంచ్ మల్లేష్

చెరువుగట్టు నుంచి తమ గ్రామానికి సరఫరా అవుతున్న సింగిల్ ఫేస్ కరెంటు కష్టాలు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు. గత ఆరు మాసాలుగా ఈ సమస్య వేధిస్తుందని పగటి వేళల్లో కరెంటు పోతే నాలుగైదు గంటల తర్వాత సరఫరా ఇస్తున్నారు. సాయంత్రం ఆరేడు గంటల ప్రాంతంలో కరెంటు సమస్య ఏర్పడితే తెల్లారే వరకు పట్టించుకునేవారు లేరని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలి లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడతాం.





విద్యుత్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం.

ట్రాన్స్కో సహాయక ఇంజనీర్ కే చంద్రశేఖర రావు

షేర్ బావి గూడెం, కొండపాక గూడెం గ్రామంలో అప్పుడప్పుడు వస్తున్న కరెంటు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. త్వరలోనే ఈ సమస్యకు త్వరలోనే పరిష్కరిస్తాం .

పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో , క్షేత్ర సందర్శనలో భాగంగా సోమవారం రైతుల పొలాలను మండల వ్యవసయాధికారి పద్మజ పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంట పొలలాలకు ఎరువులు ఇప్పుడు వేయకుండా, వర్షాలు తగ్గిన తర్వాత వేసుకోవాలని లేదంటే ,ఆ వరదలో వేసిన ఎరువులుకొట్టుకొని పోయి వృథా అయ్యే అవకాశముందని తెలిపారు. యూరియా కో ఆపరేటివ్ సొసైటీలో అందుబాటులో ఉందని రైతులు ఎంత మేరకు అవసరమో అంతమేరకు మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్షేత్ర సందర్శనలో ఏఈఓ శివకుమార్ రైతులు యాదగిరి, సత్తయ్య, శంకర్, శ్రీశైలం, సత్యనారాయణ,గౌరమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా కృష్ణారెడ్డి నియామకం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

కాంగ్రెస్ మండల నూతన అధ్యక్షునిగా వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి , భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని, సమిష్టి కృషితో భువనగిరి ఖిల్లాపై జెండా ఎగరవేస్తామని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎంపీ వెంకట్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

కారు స్పీడ్‌కు బ్రేకులు..?

- తగ్గుతున్న కేసీఆర్ చరిష్మా ..!!
- క్యాడర్, ప్రజల్లో అసంతృప్తి..!!!
- పండుగలకు భారంగా మారిన ఖర్చులు
- బలపడుతున్న ప్రతిపక్షాలు
- నేతలకు టెన్షన్ పెట్టిస్తున్న సర్వేలు
- ఉమ్మడి జిల్లాలో గులాబీకి ఆదరణ కరువు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మూడోసారి అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలన్న కేసీఆర్ ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఎన్నికలకు నాలుగు నెలల ముందే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడంతో రోజురోజుకు కారు స్పీడ్ కు బ్రేకులు పడుతున్నాయి. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కెసిఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి నిజమైన అర్హులకు అందక పోవడంతో అటు ప్రజల్లో, తమ నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్చకపోవడంతో ఇటు ద్వితీయ శ్రేణి క్యాడర్లో ఆసంతృప్తి రోజురోజుకు పెరిగిపోతుంది. కొన్ని నియోజకవర్గాలలో అభ్యర్థులను మార్చాలని కొందరు నాయకులు పట్టుబడుతున్నారు. అభ్యర్థులను మార్చకపోతే ఎన్నికల్లో సహకరించబోమని తేల్చి చెప్పేస్తున్నారు. దీంతో తమ గెలుపు ప్రశ్నార్థకంగా మారిపోతుందని ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నారు. అసంతృప్తులను బుజ్జగించేందుకు ప్రయత్నించిన ఫలితం లేకపోవడంతో అభ్యర్థుల్లో కలవరం మొదలైంది. పైగా నాలుగు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించడంతో వచ్చే రెండు మాసాలు జరగబోయే పండుగలు ఆర్థిక భారంగా మారాయి. పండుగలకు ప్రజలకు సహకరించకపోతే ఎక్కడ వ్యతిరేకత వస్తుందని భావనతో అభ్యర్థులు తప్పని పరిస్థితుల్లో ఆర్థిక భారాలను మోస్తున్నారు. పైగా సొంత క్యాడర్‌ను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో ఇప్పటి నుంచే అభ్యర్థులు రోజుకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. క్యాడర్ లో ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి కారణంగా కేసీఆర్ చరిష్మా కూడా రోజురోజుకు తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలోనే ప్రతిపక్షాలు బలపడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల కుండా ప్రతిపక్షాలన్నీ ఏకం కావడంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో కారు స్పీడ్ కు బ్రేకులు పడే పరిస్థితి నెలకొంది. దీంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలు గెలిచే అవకాశం కనిపించడం లేదు.

తగ్గుతున్న కేసీఆర్ చరిష్మా

ఎన్నికలంటే ఎంతో ఇంట్రెస్ట్‌గా ముందుకెళ్లే కేసీఆర్ చరిష్మా రోజురోజుకు తగ్గిపోతుంది. ఓటర్లను మచ్చిక చేసుకునే రాజకీయ చాణిక్యుడుగా పేరుందిన కేసీఆర్ కు ప్రజల ఆదరణ తగ్గుతుంది. ఎన్నికల ముందు అనేక సంక్షేమ పథకాలతో జిమ్మిక్కులు చేస్తూ ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతా తనకు అనుకూలంగా ఉందని భావించే లోపు ప్రజల నుండి సంతృప్తి కూడా ఎదురవుతుంది. తమ సమస్యలు పరిష్కరించాలని ఆయా రంగాలలో పనిచేసే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్నారు. వారికి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఆందోళనలను ఉధృతం చేస్తున్నారు. రోజులు, నెలలు తరబడి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ప్రకటించకపోవడంతో కిందిస్థాయి ఉద్యోగస్తుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. ప్రజా ప్రతినిధుల తీరుతో పై స్థాయి అధికారులు సైతం అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తుంది. గతంలో పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని నెలల తరబడి ఆందోళన చేశారు. అయినా వారి సమస్యలను పరిష్కరించలేదు. చివరికి పంచాయతీ కార్యదర్శులను చేసిన సేవలను గుర్తించి క్రమబద్ధీకరిస్తామని ప్రకటించారు కానీ అది కూడా ఇప్పటివరకు అమలు కాలేదు. అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది, మెప్మా లో పనిచేసే సిబ్బంది నెలల తరబడి సమ్మె చేశారు. ఇప్పుడు అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. త్వరలో ఆయా కళాశాలలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులు కూడా సమ్మె చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీనికి తోడు అనేక సంక్షేమ పథకాలు అమలులో నిజమైన అర్హులకు రాకపోవడంతో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అన్ని వర్గాల ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో కేసీఆర్ చరిస్మా పడిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

క్యాడర్లో... ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

అధికార బీఆర్ఎస్ పార్టీలో వ్యతిరేకత తీవ్రతరం అవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 స్థానాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరి పనితీరుపై ద్వితీయ శ్రేణి క్యాడర్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ఉమ్మడి జిల్లాలోని నాగార్జునసాగర్, దేవరకొండ, కోదాడ, నల్గొండ నియోజవర్గాలలో అభ్యర్థులను మార్చాలని బీఆర్ ఎస్ నాయకులు పట్టుబడుతున్నారు వారికి వ్యతిరేకంగా సభలు సమావేశా లు నిర్వహిస్తూ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కవితలకు ఇప్పటికే కలిసి విన్నవించుకున్నారు. వారి నుంచి బుజ్జగింపులే తప్ప ఇతర ఏ హామీ రాకపోవడంతో క్యాడర్ మొత్తం అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. రెబల్గా పోటీ చేసేందుకు వెనకాడ బోమని ప్రకటనలు చేస్తూ హెచ్చరిస్తున్నారు. మిగిలిన సూర్యాపేట, హుజూర్నగర్, మిర్యాలగూడ, నకిరేకల్, భువనగిరి, మునుగోడు, ఆలేరు తుంగతుర్తి నియోజకవర్గాలలో కింది స్థాయి కేడర్లో నేతల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తి బయటపడుతుంది. తమ నేతల ముందు గంభీరంగా ఉన్నప్పటికీ బయట మాత్రం అధికార టీఆర్ఎస్ లో ఉండడం వల్ల తమకేమీ లాభం కాలేదని లోలోపుల మదన పడుతున్నారు. కొన్నిచోట్ల క్యాడర్ బహిరంగంగానే నేతల తీరుపై విమర్శలు చేస్తున్నారు. ఇటీవల అమలవుతున్న దళిత, బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలు సొంత పార్టీ కార్యకర్తలకే ఇవ్వడం వల్ల ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. కార్యకర్తల్లోనూ కొందరికే పథకాలు దక్కడంతో మిగతావారు అసంతృప్తిలో ఉన్నారు. పథకాలు రాక నిజమైన పేదలు ఎక్కువమంది ప్రభుత్వం, ఎమ్మెల్యేల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమం అందుతుందని వేలాది రూపాయలు ఖర్చుపెట్టి దరఖాస్తు చేసుకున్న అవి రాకపోవడంతో తీవ్ర నిరాశలో ఉండి ప్రజాప్రతినిదుల పై మండిపడుతున్నారు. మొత్తం మీద అధికార బీఆర్ఎస్ పార్టీపై, ప్రజాప్రతినిదులపై అసంతృప్తి వెలవడుతుంది.

టెన్షన్ పెట్టిస్తున్న సర్వేలు

ఎలాగైనా ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచి హ్యాట్రిక్ సాధించాలన్న కేసీఆర్ ప్రతి 15 రోజులకు ఓసారి నియోజకవర్గాలలో ప్రత్యేకంగా సర్వేలు చేస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు, వారి మీద ప్రజలకు ఉన్న ఆదరభిమానాలు, బలాలు బలహీనతలు, ప్రతిపక్ష పార్టీల బలాలు బలహీనతలను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా తెలుసుకుంటున్నారు. నేతలపై ఉన్న వ్యతిరేకతను నివారించేందుకు నేతలకు దిశ, నిర్దేశం చేస్తున్న ఫలితం లేకుండా పోతుంది అసంతృప్తిగా ఉన్న కింది స్థాయి క్యాడర్ ను ఒకటికి నాలుగు సార్లు బుజ్జగించి చివరికి వినకపోతే బెదిరింపులకు దిగుతున్నట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం. సర్వే రిపోర్ట్ లు ఎలా వస్తుందో బాస్ నుండి నుండి ఎలాంటి చివాట్లు పడాల్సి వస్తుందోనని నేతల్లో టెన్షన్ నెలకొంది. దీనికి తోడు వచ్చే రెండు మాసాల్లో వినాయక చవితి దసరా దీపావళి వంటి పెద్ద పండుగలు ఉన్నాయి. వీటికి పెద్ద ఎత్తున చందాలు రాయాల్సి ఉంటుందని ఇది ఇప్పటి నుంచే తలకు మించిన భారం మని ఆందోళన చెందుతున్నారు.

బలపడుతున్న ప్రతిపక్ష పార్టీలు

కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు కంచు కోటగా నిలిచిన ఉమ్మడి నల్గొండ జిల్లా మారిన రాజకీయ సమీకరణ రీత్యా గులాబీ మయంగా మారింది. ఇప్పుడు ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల వ్యతిరేకత వల్ల తిరిగి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పుంజుకుంటున్నాయి. కాంగ్రెస్‌తో రాజకీయ ఉద్దండులు ఉన్న ఈ జిల్లాలో కమ్యూనిస్టులు తోడు కావడంతో ప్రతిపక్షాల బలం మరింత పెరిగింది. పార్టీని శాసించే స్థాయిలో ఉన్న కుందూరు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డి నేతలు ఈ జిల్లాలోనే ఉన్నారు. వీరు ప్రాతినిధ్య వహించేందుకు ప్రయత్నిస్తున్న నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున పట్టు ఉన్నది. దీనితోడు ఒక్కొక్కరు మరో రెండు, మూడు నియోజకవర్గాలలో గెలుపోవటములు ప్రభావితం చూపే స్థాయిలో ఉన్నారు. ఆ నియోజకవర్గాలలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఉన్న వ్యతిరేకత వీరికి లాభం చేకూరుస్తుందని, వీరికి సునాశయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కమ్యూనిస్టులకు మంచిపట్టున్న ఈ జిల్లాలో కాంగ్రెస్ తో జతకట్టడంతో వీరి బలం మరింత పెరిగింది.మిర్యాలగూడ, నకిరేకల్, నల్గొండ, హుజూర్‌నగర్, కోదాడ, మునుగోడు, దేవరకొండ, ఆలేరు, భువనగిరి నియోజవర్గాలలో సీపీఐ(ఎం), సీపీఐలకు మంచి బలం ఉంది. మిర్యాలగూడ మునుగోడు నియోజకవర్గలలో గెలిచే సత్తా ఉంది. గతంలో కూడా గెలిచిన దాఖలాలు ఉన్నాయి. మిగిలిన నియోజకవర్గం వీరు బలపరిచిన అభ్యర్థులు గెలిచేందుకు అవకాశం ఎక్కువగా ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని ఆయా పార్టీల అగ్ర నేతలు ఇప్పటికే ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు గెలిచి క్లీన్ సీప్ చేస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ జిల్లాలో అధికార బీఆర్ఎస్ పార్టీకి గడ్డు కాలమేనని ప్రజలు చెప్పుకోవడం విశేషం.

కలెక్టర్ అధ్యక్షతన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

- బస్టాండ్ పరిధిలో ప్రైవేట్ వాహనాలకు అనుమతి నిరాకరణ
- అక్రమ రవాణాను అరికట్టాలి
- సీజ్ చేసిన వాహనాలను వేలం వేయాలి
- కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయములో సోమవారం జరిగిన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటి సమావేశము జిల్లా కలెక్టర్ అర్వి.కర్ణన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కమిటీ కి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, కో- చైర్మన్ గా జిల్లా ఎస్.పి, కమిటీ సభ్యులుగా జిల్లా రవాణా అధికారి, టిఎస్ ఆర్టిసి రీజినల్ మేనేజర్, ఉన్నారు. ఈ సమావేశములో టిఎస్ఆర్టిసి, రీజినల్ మేనేజర్, నల్గొండ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ మాట్లాడుతూ పోలీసు, రవాణా శాఖ అధికారులు బస్టాండ్ పరిధిలో రెండు కిలోమీటర్ల వరకు ఏటువంటి ప్రైవేటు వాహనాలను నిలపకుండా చూడాలని, స్వంత వాహనములల్లో, ఎల్లో ప్లేట్ వాహనములలో అక్రమ రవాణాను అరికట్టాలని , కాంట్రాక్టు క్యారేజ్ వాహనాలను స్టేజి క్యారేజ్ గా నడపకుండ చూడాలని సూచించారు. అంతేకాకుండా ఆర్టిసి కి చేయుతనివ్వాలని పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.ఈ అక్రమ రవాణా నకరేకల్ బస్టాండ్, కొండమల్లేపల్లి బస్టాండ్ (దేవరకొండ), మిర్యాలగూడ బస్టాండ్, నార్కెట్ పల్లి, నల్గొండ బస్టాండ్ ల నుండి అధికంగా జరుగుతున్నాయని ఆయా శాఖల అధికారులకు తెలిపారు. అంతే కాకుండా పైన తెలిపిన నాలుగు డిపో గ్యారేజ్ పరిధిలో సిజ్ చేయబడి ఉన్న 105 వాహనములకు వేలం వేయవలసిందిగా రవాణా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమములో టి ఎస్ ఆర్టిసి రీజినల్ మేనేజర్ శ్రీదేవి, పోలీస్ శాఖా నుండి డిఎస్పి బి. సైదా, రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ లు ఎస్. మాధవి వి. శివశంకర్ నల్గొండ జిల్లా కు చెందిన వివిధ డిపోల మేనేజర్ లు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యతను ఇవ్వాలి

ప్రజావాణి లో ప్రజల నుండి అందిన అర్జీలు పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి కష్ట పడి తమ సమస్య లపైన వినతులను ఇవ్వడాని కీ ప్రతీ వారం కలెక్టరెట్ కీ ప్రజలు వస్తుంటారని ఆయా ప్రజల నుండి అందిన అర్జీలను పరిశీలించిపరిష్కారం చేయాలని అన్నారు.ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మందులు పక్కకేశారు..!

- మందులు అడిగితే లేవంటారు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

సాధారణంగా ప్రజారోగ్యానికి పంపిణీ చేయాలని ప్రభుత్వం మందులను సమకూర్చి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో రోగులకు పంపిణీ చేసేందుకు మందులను పంపిణీ చేస్తుంటారు. అలా పంపిణీ చేసిన మందులను అవసరాల మేరకు ఉపకేంద్రాలకు పంపిణీ చేసి రోగులకు అందేవిధంగా చూస్తూ ఉంటారు. అయితే రోగులకు అందించాల్సిన మందులను సద్వినియోగం అయ్యే విధంగా చూడకుండా, గడువు ముగిసే వరకు ఉపకేంద్రాలకు పంపిణీ చేయకుండా, వాటిని గడువు ముగిసే వరకు పక్కకి పడేసి కప్పిపుచ్చుకునేందుకు ఆరోగ్య ఉపకేంద్రంలో దాచిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య కేంద్రానికి ఉపకేంద్రాలకు పంపిణీ చేసేందుకు కరోనా సమయంలో విడుదల చేసిన మందులు, అవే కాకుండా నీరసానికి ఉపయోగించే గ్లూకోజ్ సెలైన్ బాటిళ్లను, ఇతర వ్యాధులు ప్రబలకుండా ఉపయోగించే మందులను, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఉపకేంద్రాలకు పంపిణీ చేయకుండా పక్కకు పడేశారు.మందుల గడువు ముగిసేలోపు వాటిని ఉపయోగించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉండగా అలాంటివేమీ తీసుకోకపోవడంతో గడువు ముగిసిన మందులు సుమారు పది బస్తాలలు, డబ్బాలలో కుప్పలు కుప్పలుగా మందుల షీట్లు, సిట్రోజన్, పారాసెటమల్, ఐరన్, కాల్షియం, మెట్రోజిల్, బిపి, షుగర్, టానిక్ బాటిళ్లను, గ్లూకోజ్ సెలైన్ బాటిళ్లను, సిరంజీలను ఎవరికి అనుమానం రాకుండా లింగాల సబ్ సెంటర్‌లో దాచిపెట్టారు.అయితే ప్రజలకు పంచాల్సిన ఈ మందులు ప్రజలకు చేరకుండా.. ఉపకేంద్రాలకు సరఫరా చేయకుండా.. ఒక ఉపకేంద్రంలో దాచి ఉంచడంతో ఉపకేంద్రంలో ఎందుకు దాచారని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే పీహెచ్‌సీకి అధికారులు, ప్రజా ప్రతినిధులు పర్యవేక్షించేందుకు తరచూ వచ్చివెళ్తుంటారని, వారికి తెలిస్తే తమ ఉద్యోగాలకు భద్రత కరువవుతోందని ఉపకేంద్రంలో దాచి ఉంచారని, మోడల్ పీహెచ్‌సీ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోగా ఆ చెకింగ్ సమయంలో ఉపకేంద్రానికి తరలించి ఉండవచ్చని అనుమానాలున్నాయి.పీహెచ్‌సీకి ఉపకేంద్రాలకు మందుల కోసం వెళితే మందులు లేవని, బయట తీసుకోవాలని చిట్టీలు రాస్తు.. పంపిణీ చేయాల్సిన మందులను ఈ విధంగా వృథా చేయడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం
డిప్యూటీ డీఎంహెచ్ఓ హార్షవర్ధన్

సదరు మందులను గ్రామాల్లోని ఉపకేంద్రాలకు, రోగులకు, ప్రజలకు పంచాలి.వృథా చేయొద్దు. మందులను గడువుకు మూడు నెలల ముందు నుండే చర్యలు తీసుకోవాలి. మందులు ఈ విధంగా వృథా అయినట్టు తమ దృష్టికి రాలేదు.ఘటనపై విచారణ జరుపుతాం.

మునుగోడులో..అంతర్గత రోడ్లు అధ్వానం

- పట్టించుకోని పాలకులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గం లోనీ పలు గ్రామాలకు వెళ్లే అంతర్గత(లింకు)రోడ్లు అద్వానంగా మారాయి.పట్టించుకోవాల్సిన పాలకులు,అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. నిత్యం ఈ రోడ్లపై వెళ్లాల్సిన వారికి ఇబ్బందులు తప్పడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు.పెద్ద గుంతలు పడడంతో ప్రజలకు,ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.వర్షాలు పడితే చాలు కొన్ని రోడ్లు బురద మడులను తలపిస్తున్నాయి.మరికొన్ని రోడ్లు అయితే వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితిలో ఉన్నాయి.అనేకమంది ఈ రోడ్ల వెంట వెళ్తూ ప్రమాదాలకు గురైన గాయాల పాలైన సంఘటనలు లేకపోలేదు.కొన్ని రోడ్లపై వెళ్లేవారు పాయింట్ పైకి మల్చుకొని,చెప్పులు చేతుల పట్టుకుని మోటార్ సైకిల్ ను నెట్టుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.ఎన్నికల అప్పుడు హామీలు ఇవ్వడం తర్వాత మర్చిపోవడం ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు,రాజకీయ నాయకులకు సర్వసాధారణమైందనీ ప్రజలు విమర్శిస్తున్నారు.ఉప ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ పలు గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్లను పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు.కొన్ని రోడ్లకు నిధులు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభించని పరిస్థితి నెలకొంది.సాధారణ ఎన్నికలు సమీపిస్తుండడంతో మంజూరైన రోడ్లు మరమ్మత్తు అయ్యేనా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో బాగు చేయాల్సిన అంతర్గత రోడ్లు

నారాయణపురంలో... సర్వేలు ఆర్ అండ్ బి రోడ్డు నుండి గొల్లగూడెం మీదుగా కాట్రేవ్ ఆరెగూడెం, చిమిర్యాల నుండి కోతుల పురం,గుజ్జ నుండి చలిమెడఅల్లం దేవి చెరువు నుండి నాగవారిగూడెం మీదుగా శేర్లాడెం వరకు,.నారాయణపురం నుండి దుబ్బలగూడెం,మహ్మదాబాద్ నుంచి దుబ్బల గూడెం,చిమిర్యాల నుంచి సుద్దబాయిగూడెం మీదుగా నారాయణపురం,సర్వేలు అడ్డరోడ్డు నుంచి ఎర్రగుంట చిల్లన్న బాయి మీదుగా కొత్తగూడెం అడ్డరోడ్ వరకు, కొత్తగూడెం నుంచి జనగాం అడ్డరోడ్డు వరకు,మల్లారెడ్డిగూడెం నుంచి లింగవారి గూడెం వరకు,వాయిలపెల్లి నుంచి గట్టుప్పల్ వరకు, వాయిల పెల్లి నుంచి గొల్లగూడెం, జనగాం నుంచి వాచ్యాతండా, పొర్లగడ్డ తండా నుంచి గరికతండా ఐదుదోనాల తండా నుంచి కడీలబ్బాయి తాండవరకు బాగు చేయాల్సి ఉంది.

మునుగోడు మండలంలో.. కొంపల్లి నుంచి కలకుంట్ల,.కొంపల్లి నుంచి కోతులారం పిడబ్ల్యు రోడ్డు వరకు,కల్వలపల్లి నుంచి గూడపూర్,కల్వలపల్లి నుంచి అంగడిపేట,కలవలపల్లి నుంచి ఔరవాణి,కలవలపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు, పులి పలుకుల నుంచి ఊకోండి,పులివలుపుల నుంచి సింగారం,పులిపలుపుల నుంచి రత్తేపల్లి,బీరెల్లి గూడెం వరకు, రత్తిపెల్లి నుంచి ఎలికట్టె, సింగారం నుంచి కచలాపురం, కొరటికల్ నుంచి రేగట్టే , కొరటికల్ నుంచి సిరితపల్లి ,కొరటికల్లు నుంచి దుబ్బ కాలువ,లక్ష్మీదేవి గూడెం మీదగా మునుగోడు రోడ్డు వరకు, కొంపల్లి నుంచి కోతులారం, కోతులారం నుంచి కిష్టాపురం, తాళ్లెంలో నుంచి ఇప్పర్తి .ఎల్లగూడెం నుంచి జక్కలివారిగూడెం, రామకృష్ణాపురం నుంచి సోలిపురం (రోడ్డు,కల్వర్టు), చందూరు పీడబ్ల్యూ రోడ్డు నుంచి సానబండ వరకు, నల్గొండ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి గుండ్లోని గూడెం వరకుచేయాలి.

చండూరు మండలంలో..

నేర్మట నుంచి గొల్లగూడెం,నేర్మట నుంచి శేరి గూడెం,నేర్మట నుంచి లంకలపల్లి, తాస్కాన్ గూడెం నుంచి శిర్దిపల్లి, తాస్కాన్గూడెం నుంచి పుల్లెంల అడ్డ రోడ్డు వరకు .పుల్లెంల నుంచి బోడంగపర్తి,పుల్లెముల నుంచి నెర్మట, తిమ్మారెడ్డి గూడెం నుంచి తుమ్మలపల్లి, బోడంగిపర్తి నుంచి సోలిపురం, చండూర్ ఆర్ అండ్ బి రోడ్డు నుంచి దుబ్బగూడం, గుండ్రపల్లి నుంచి తుమ్మలపల్లి,గుండ్రపల్లి నుంచి సామలపల్లి వరకు

చౌటుప్పల్ మండలంలో.... చౌటుప్పల్ జాతీయ రహదారి నుంచి తాళ్ల సింగారం వరకు, తాళ్ల సింగారం నుంచి చౌటుప్పల్, జాతీయ రహదారి నుంచి కొయ్యలగూడెం, నాగారం మీదగా పీపల్ పహాడ్ వరకు, పీపల్ పహాడ్ నుంచి ఎల్లాయి గుట్ట అడ్డరోడ్ వరకు, అల్లాపురం నుంచి సరళ మైసమ్మ గుడి వరకు

గట్టుప్పల్ మండలంలో..తేరేట్‌పల్లి నుంచి నామాపురం,తెరట్టుపల్లి నుంచి వెల్మకన్నె వరకు. కొట్టాల నుండి శివన్న గూడెం. కమ్మగూడెం నుంచి శేరిగూడెం,శేరిగూడెం నుంచి నామాపూరం వరకు,నామాపురం నుంచి లంకలపల్లి,నామాపురం నుంచి అంతంపేట వరకు, వెల్మకన్నె నుంచి కల్వకుంట్ల, గట్టుపల్ నుంచి పుట్టపాక, కమ్మ గూడెం నుంచి వెల్మకన్నె వరకు,

మర్రిగూడెం మండలంలో... మేటిచంద్రాపురం(ఇందుర్తి)నుండి లెంకలపల్లి రోడ్డు వరకు, మేటిచంద్రాపురం స్కూల్ నుండి అంతంపేట వరకు, సరంపేట నుండి సరంపేటతండా,తండా నుండి దామెర భీమనపల్లి వరకు, లెంకలపల్లి నుంచి పాకగూడెం మీదగా పాత చంద్రపురం వరకు, రాజ్మెడ్డి పల్లి నుంచి చర్లగూడెం రోడ్డు వరకు, కొండూరు నుండి తండా మీదుగా కిష్టరాయపల్లి రోడ్డు వరకు, కొండూరు నుండి గుట్ట మీదగా తండ వరకు, తిరగండ్లపల్లి నుంచి నరసింహపురం గేట్ వరకు, తుమ్మలపల్లి నుంచి అజ్మాపురం, కేబిపల్లి నుండి సాయిబండ తండా వరకు, సాయి బండ తండా నుండి అంతంపేట వరకు, శివన్నగూడెం సబ్ స్టేషన్ నుండి సరంపేట వరకు, తాందారుపల్లి నుంచి వట్టిపల్లి వరకు, కొండూరు నుండి గేటు వరకు, మర్రిగూడెం ఎంపీడీవో కార్యాలయం నుండి వట్టిపల్లి వరకు, వట్టిపల్లి నుండి పాతబట్లపల్లి వరకు, కేబిపల్లి హరిజనవాడ నుండి శివన్న గూడెం వరకు,అంతంపేట గ్రామపంచాయతీ నుండి హరిజన తండా మీదగా నామాపురం వరకు,కొట్టాల స్కూల్ నుంచి అంతంపేట వరకుబాగు చేయాల్సి ఉంది.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



తెలంగాణ రాష్ట్రంలో 70 వేల అంగన్‌వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ బొలిశెట్టి భాస్కరమ్మ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం సూర్యాపేట ప్రాజెక్టు పరిధిలోని 6 మండలాలో 100 అంగన్‌వాడీ సెంటర్ టీచర్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.జిల్లా అధికారి జ్యోతి పద్మకు సమ్మెనోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో కూడా ఎన్ని నిర్బంధాలు విధించి, బెదిరింపులు చేసినా సూపర్ వైజర్స్‌తో సెంటర్స్ విజిటింగ్ పెట్టినా సమ్మె ఆపేది లేదని హెచ్చరించారు.పనిఒత్తిడితో,అధికారుల ఒత్తిడితో 15 రకాల రికార్డ్ మెయింటెన్స్ చేస్తూ ప్రభుత్వ కార్యకలాపాలు చేస్తున్న కానీ వారికి కనీస వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం వెట్టి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, సెంటర్ అద్దెలు చెల్లించలేక నానాఇబ్బందులు పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు.అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీసవేతనం రూ.26 వేలివ్వాలని, సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్టుగా గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు.రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్స్‌కు రూ.5 లక్షలివ్వాలని కోరారు.ప్రమాద బీమా రూ.5 లక్షలు చెల్లించాలని,2017 నుండి డీఏ, టీఏ ఇంక్రిమెంట్లు, ఇన్‌చార్జి అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు.అంగన్ వాడీ ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సంపూర్ణమద్దతు తెలియజేస్తుందన్నారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల కపటప్రేమ చూపుతుందన్నారు.ప్రభుత్వ కార్యాక లపాలు క్షేత్ర స్థాయిలో అమలుకు కృషి చేస్తున్న వారికి వేతనాలు పెంచడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రణపంగి లలిత, వసంత, లక్ష్మీ, జానిబేగం, జయమ్మ మంగమ్మ పాల్గొన్నారు.

విజయభేరి సభకోసం డీసీపీ సన్నాహక సమావేశం

నవతెలంగాణ - భువనగిరి

కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయధికార విభాగం సీడబ్ల్యూసీ సమావేశాలు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17న హైదరాబాదులో నిర్వహించనున్న విజయభేరి సభ విజయవంతం కోసం సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, పంజాల రామాంజనేయులు గౌడ్, వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి , పీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, కసుబ్బ శ్రీనివాసరావు, సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, చల్ల గురుగుల రఘుబాబు. వివిధ మండలాల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, పాక మల్లేష్ యాదవ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, కానుగు బాలరాజ్ గౌడ్, పాశం సత్తిరెడ్డి, నమిల మహేందర్ గౌడ్, కూర వెంకటేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్, దర్గాయి హరిప్రసాద్ పాల్గొన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలకు ప్రభుత్వం కృషి

తుంగతుర్తి:గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు.సోమవారం మండలపరిధిలోని అన్నారం గ్రామంలో రూ.17 లక్షల వ్యయంతో నిర్మించనున్న పల్లె దవాఖానాకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.గత పాలకుల నిర్లక్ష్యంతో గ్రామీణ వైద్యం కుంటుపడిపోయిందన్నారు.ప్రతి చిన్న ఆరోగ్య సమస్యలకు పట్టణాలకు వెళ్లే దుస్థితిని తీసుకొచ్చారని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ గ్రామీణ వైద్యంపై దృష్టి సారించారన్నారు.మారుమూల పల్లెల్లో సైతం ఆరోగ్య కేంద్రాలను, ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం కంటికి రెప్పలా కాపాడుతున్నారన్నారు.అనంతరం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, పోగుల శ్రీకాంత్ రెడ్డి, కడారి దాసు, ప్రవీణ్, సాగర్, పరశురాములు, నవీన్, సీపీఎం నాయకులు పల్లా సుదర్శన్, వివిధ వార్డుల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.